జనం కోసం - మన అక్షరం

# అక్షర వెలుగు

www.aksharavelugu.com

తెలుగు దిన పత్రిక

TELTEL02057

శుక్ర వారం | 25.03.22 | తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ | ఎడిటర్ : పృధ్వీరాజు. జి | సంపుటి - 01, సంచిక-32 | పేజీలు - 4 | వెల రూ. 5

Published From Hyderabad Circulated by Hyderabad, Rangareddy, Nalgonda, Karimnagar, Warangal, Mahaboobnagar, Kammam, Medak





ఏ.సి.బి. టోల్ ఫ్రీ నెంబర్ - 1064 -104

Anti-Corruption Bureau, Telangana State
అవినీతి నిరోధక శాఖ, తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యాలయం
రోడ్ నెంబర్ 12, బంజారా హిల్స్, హైదరాబాద్ - 500 034
ఫోన్ నెంబర్ : 040-23251555, 9440446126
ఈ-మెయిల్ : dg_acb@telangana.gov.in


## కేంద్రం తీరు దురదృష్టకరం

పీయూష్ గోయల్ వైఖరి అహంకారపూరితం



**న్యూఢిల్లీ, మార్చి 24 (అక్షర వెలుగు):** వ్యవసాయ ప్రధాన దేశంలో ఒక రాష్ట్రం పట్ల కేంద్రం ఇటువంటి ప్రదర్శించడం వైఖరి అవాంఛనీయం పాడిందే పాట పాసుపండ్ల దాసు అన్నట్లు కేంద్రం, నరేంద్ర మోడీ వైఖరి ఉంది కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ దుర్మార్గ పూరితంగా మాట్లాడారు .. మాకంటే ముందే పీయూష్ గోయల్ మీడియా వద్దకు ఆతృతగా వచ్చి తెలంగాణ ప్రభుత్వం రైతులను తప్పుదారి పట్టిస్తుందని చెప్పడం సిగ్గుచేటు పండిన పంట కొనుగోలు బాధ్యత అంతా కేంద్రానిది .. కేంద్రానికి గ్రామీణ ఆర్థిక వ్యవస్థ మీద అవగాహన లేదు ధాన్యం సేకరణకు, పప్పు దినుసుల సేకరణకు తేడా కేంద్రానికి తెలియడం లేదు కేంద్రం ఏం చెప్పినా ప్రజలు నమ్ముతారనుకోవడం అవివేకం వడ్లను వడ్ల లాగా సేకరించాలి .. గోధుమల సేకరణ అంటే గోధుమ పిండి సేకరిస్తారా బీజేపీకే తెలివి ఉంది .. ఇతరులకు లేనట్లు భావిస్తున్నారు దేశ రైతులను రోడ్డు మీద నిలబెట్టి, దాదాపు 700 మంది చావుకు కారణమైన సిగ్గులేని ప్రభుత్వం బీజేపీ ప్రభుత్వం ఆఖరుకు రైతులకు చేతులెత్తి మొక్కి క్షమాపణ చెప్పింది నిజం కాదా తెలంగాణ బీజేపీ సన్నాసులు మేం కొనిపిస్తాం మీరు వరి వేయండి అని రైతులను రెచ్చగొట్టారు తెలంగాణ రైతులకు మేము విజ్ఞప్తి చేసి 50 లక్షల ఎకరాల వరి సాగును 30 లక్షలకు తగ్గించాం కేంద్రంలో ఉన్నది రైతు, పేదల ప్రభుత్వం కాదు .. పొద్దున, మాపున లెక్కలు చూసుకునే వ్యాపారాత్మక ప్రభుత్వం దేశంలో ఏ రాష్ట్రంలో లేనివిధంగా తెలంగాణ ప్రభుత్వం నీళ్లిచ్చి, కరెంటు ఇచ్చి , రైతుబంధు ఇచ్చి, రైతుభీమా ఇచ్చి పంటలు సాగు చేసేలా ప్రోత్సహించింది .. ఇన్ని చేసినందుకు మాది రైతు వ్యతిరేక (మిగతా 2వ పేజీలో)

## గ్యాస్,పెట్రోల్,డిజిల్ రేట్లు
# తక్షణమే తగ్గించాలి

### ధరలపై టిఆర్ఎస్ రాష్ట్రవ్యాప్తంగా ధర్నాలు

- ఖాళీ గ్యాస్ సిలండర్లతో రోడ్లపై మహిళల నిరసనలు
- రోడ్లపైనే వంటా వార్పుతో ఆందోళనలు
- నిజామాబాద్,సూర్యాపేట, పాలమూరుల్లో భారీ ప్రదర్శనలు
- మోడీకి వ్యతిరేకంగా మిన్నంటిన నినాదాలు



**హైదరాబాద్, మార్చి 24 (అక్షర వెలుగు):** టిఆర్ఎస్ పిలుపుతో కేంద్ర ప్రభుత్వం డీజిల్, పెట్రోల్ వంట గ్యాస్ ధరలనుపెంచడంపై రాష్ట్రవ్యాప్త ఆందోళనల్లో మహిళా కార్యకర్తలు భగ్గుమన్నారు. బీజేపీ ప్రభుత్వం ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు కొనసాగుతున్నాయి. తెలంగాణ వ్యాప్తంగా మహిళలు ఖాళీ గ్యాస్ సిలండర్లతో రోడ్లపై నిరసనలు తెలిపారు. రోడ్లపైనే వంటా వార్పు చేపట్టి తమ ఆందోళనలు కొనసాగించారు. టీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపట్టారు. ప్రధాని నరేంద్ర మోదీ దిష్టిబొమ్మలను దగ్ధం చేశారు. పెంచిన ధరలు తగ్గించే వరకు ఉద్యమిస్తామని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే బీగగాల గణెశిశ్ అన్నారు. నిజామబాద్ టౌన్‌లో మోడీ డౌన్ డౌన్ నినాదాలు మార్మోగాయి. పెరిగిన గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలపై మహిళలు తిరుగుబావుటా ఎగుర వేశారు. దిక్కులు పిక్కటిల్లేలా నినాదాలు చేశారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం విధానాలపై సీఎం కేసీఆర్ ఇచ్చిన పిలుపు మేరకు నారీ లోకం పెద్ద ఎత్తున స్పందించింది. ప్రధాని మోదీ డౌన్ డౌన్ ..కేంద్ర ప్రభుత్వ విధానాలు నశించాలి..పెరిగిన గ్యాస్,డీజిల్ ధరలు తగ్గించాలనే ఆడబిడ్డల నినాదాలతో సూర్యాపేట పట్టణం మార్మోగింది. జిల్లా కేంద్రంలోని స్థానిక ఎమ్మెల్యే, విద్యుత్ శాఖ మంత్రి జగదీష్ రెడ్డి క్యాంప్ కార్యాలయం నుంచి మొదలైన మహిళల నిరసన ప్రదర్శన.. శంకర్ విలాస్,యంజి రోడ్, తెలంగాణా తల్లి విగ్రహం మీదుగా కొత్త బస్ స్టాండ్ కు చేరుకుంది. భారీ ఎత్తున తరలివచ్చిన మహిళలు ఖాళీ గ్యాస్ సిలిండర్లతో నిరసన చేపట్టారు. ప్రధాని మోదీ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం పెంచిన చార్జీలను తగ్గించే వరకు ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కరీంనగర్ జిల్లా చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్.. పెరిగిన (మిగతా 2వ పేజీలో)

- పెట్రో ధరలపై భగ్గుమన్న టిఆర్ఎస్
- రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలకు దిగిన మహిళలు
- పలుచోట్ల మోడీ దిష్టిబొమ్మల దహనం
- బిజెపి,మోడీకి వ్యతిరేకంగా నినిదించిన మగువలు
- తెలంగాణ ఉద్యమం తరవాత రోడ్డెక్కామన్న కవిత
- కేంద్రం తీరుపై ఘాటు విమర్శలు చేసిన ఎమ్మెల్సీ
- హైదరాబాద్ ధర్నాలో పాల్గొన్న మంత్రులు, ప్రజా ప్రతినిధులు

## యాదాద్రిలో కొనసాగుతున్న మహాకుంభ సంప్రోక్షణ

**యాదాద్రి, మార్చి 24 (అక్షర వెలుగు):** ప్రసిద్ధ పుణ్యక్షేత్రం యాదాద్రి లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో నాలుగో రోజు ఆలయ ఉద్ఘాటన కార్యక్రమాలు కన్నులపండువగా జరుగుతున్నాయి. మహాకుంభ సంప్రోక్షణ పర్వాల్లో భాగంగా పంచకుండాత్మక మహాయాగం నిర్వహిస్తున్నారు. పంచకుండాత్మక మహాయాగం ముగిశాక, మహాకుంభ సంప్రోక్షణ పర్వం నిర్వహించే సోమవారం (మిగతా 2వ పేజీలో)



## సమిష్టి కృషితోనే సమగ్ర అభివృద్ధి

**ఇబ్రహీంపూర్‌లో డబుల్ ఇండ్ల ప్రారంభం**

**పలుకార్యక్రమాల్లో పాల్గొన్న మంత్రి హరీష్ రావు**



**సిద్ధిపేట,మార్చి 24 (అక్షర వెలుగు):** సమిష్టి కృషితోనే సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని మంత్రి హరీష్ రావు అన్నారు. . అందరి భాగస్వామ్యంతోనే మీ గ్రామానికి గౌరవం వచ్చింది. ఐకమత్యం తో ఆదర్శంగా తీర్చిదిద్దిన ప్రజల కృషి ప్రశంసనీయమని వైద్య,ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు అన్నారు. జిల్లా పర్యటనలో భాగంగా మంత్రి (మిగతా 2వ పేజీలో)

## సూర్యాపేట కు ఐటి హబ్

- ఫలించనున్న మంత్రి జగదీష్ రెడ్డి కృషి
- ముందుకొస్తున్న గ్లోబల్ ఐటి మరియు ఇతర సంస్థలు
- అమెరికాలోని కాలిఫోర్నియా లో ప్రకటించిన ఐటి మంత్రి కేటీఆర్




**సూర్యాపేట, మార్చి 24 (అక్షర వెలుగు):** జిల్లా ప్రజలకు తీపి కబురు.జిల్లా కేంద్రంలో త్వరలో ఐటి హబ్ ప్రారంభించేందుకు ప్రణాలికలు రూపుదిద్దుకున్నాయి. స్థానిక శాసనసభ్యులు రాష్ట్ర విద్యుత్ శాఖామంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి చేసిన కృషి ఫలించబోతుంది.ఈ మేరకు సూర్యాపేట లో ఐటి హబ్ ప్రారంభించబోతున్నట్లు అమెరికా పర్యటనలో ఉన్న రాష్ట్ర ఐటి మరియు పురపాలన శాఖామంత్రి కేటీఆర్ కాలిఫోర్నియా లో ప్రకటించారు.అందుకు గాను గ్లోబల్ ఐటి సంస్థ తో పాటు మరిన్ని సంస్థలు ముందుకు వస్తున్నాయని ఆయన స్పష్టం చేశారు.

## హైదరాబాద్ఐఐటీలో స్మార్ట్ మెడికల్ ఐసియూ

ప్రారంభించిన గవర్నర్ తమిళసై




**హైదరాబాద్, మార్చి 24 (అక్షర వెలుగు):** కంది ఐఐటీ హైదరాబాద్‌లో జీవన్ లైట్ స్మార్ట్ మెడికల్ ఐసీయూను రాష్ట్ర గవర్నర్ తమిళిసై సౌందర రాజన్ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఐఐటీ హైదరాబాద్‌లో తయారు చేసిన జీవన్ లైట్ స్మార్ట్ మెడికల్ ఐసీయూ వెంటిలెటర్‌ను ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. కరోనా సమయంలో వెంటిలెటర్ కోసం ప్రజలు ఇబ్బందులు పడ్డారన్నారు. మహమ్మారి సమయంలో భారతీయులు ఎన్నో ఆవిష్కరణలు చేశారని, దేశంలో నుంచి కొవిడ్ వ్యాక్సిన్ వచ్చిందన్నారు. దేశం నుంచి గొప్ప గొప్ప ఆవిష్కరణలు రావడం గర్వంగా ఉందన్న ఆమె.. రాష్ట్రం ఫార్మా రంగానికి క్యాపిటర్‌గా ఉన్నదని, తెలంగాణ నుంచి ప్రపంచవ్యాప్తంగా వ్యాక్సిన్, మందులు ఎగుమతులు జరిగాయన్నారు.

### 28, 29 తేదీల్లో దేశవ్యాప్త సమ్మె

కార్మిక సంఘాల

## పిలుపు

**న్యూఢిల్లీ, మార్చి 24 (అక్షర వెలుగు):** కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈ నెల 28, 29 తేదీల్లో దేశవ్యాప్త సమ్మె చేపట్టనున్నట్టు కేంద్ర కార్మిక సంఘాలు తెలిపాయి. ఈ సమ్మెలో రవాణా, విద్యుత్తు, బ్యాంకింగ్, ఇన్సూరెన్స్.. ఇలా అన్ని రంగాల కార్మికులు పాల్గొంటారని వెల్లడించాయి. కేంద్ర ప్రభుత్వం ఈపీఎఫ్ వడ్డీ రేటును 8.5 నుంచి 8.1 శాతానికి తగ్గించిందని, ఇంధన ధరలను ఎడాపెడా పెంచుతున్నదని కార్మిక సంఘాలు విమర్శించాయి. దీని ప్రభావం సామాన్య ప్రజలు, రైతులు, కార్మికులపై అధికంగా పడుతున్నదని పేర్కొన్నాయి. మరోవైపు కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రైవేటీకరణ విధానాలకు వ్యతిరేకంగా ఈ నెల 28, 29 తేదీల్లో దేశవ్యాప్త సమ్మె చేపట్టనున్నట్టు విద్యుత్తు రంగ ఉద్యోగులు ప్రకటించారు.విద్యుత్తు ఉద్యోగులు, ఇంజినీర్ల జాతీయ సమన్వయ కమిటీ సమావేశంలో ఈ నిర్ణయం తీసుకొన్నారు.

## హిజాబుపై అత్యవసర విచారణకు సుప్రీం నో

- అంశాన్ని మరింత సున్నితం చేయొద్దని హితవు
- విచారణ తేదీని ప్రకటించేందుకు తిరస్కరణ

**న్యూఢిల్లీ, మార్చి 24 (అక్షర వెలుగు):** విద్యా సంస్థల తరగతి గదుల్లో విద్యార్థినులు హిజాబ్ ధరించరాదని కర్ణాటక హైకోర్టు ఇచ్చిన తీర్పుపై అత్యవసర విచారణ జరిపేందుకు సుప్రీంకోర్టు గురువారం నిరాకరించింది. ఈ అపీలుపై విచారణ జరిపే తేదీని ప్రకటించేందుకు తిరస్కరించింది. ఈ అంశాన్ని మరింత సున్నితంగా మార్చవద్దని కోరింది. కర్ణాటక హైకోర్టు ఇటీవల ఇచ్చిన తీర్పులో హిజాబ్‌ను ధరించడం ఇస్లాం ప్రకారం మతపరమైన ఆచారం కాదని తెలిపింది. విద్యా సంస్థల్లో హిజాబ్ సహా మతపరమైన వస్త్రాలను ధరించడంపై విధించిన నిషేధాన్ని సమర్థించింది. ఈ తీర్పుపై సుప్రీంకోర్టులో అపీలు దాఖలైంది. ఇదిలావుండగా, ఈ తీర్పు చెప్పిన న్యాయమూర్తులు (ప్రధాన న్యాయమూర్తి) జస్టిస్ రితు రాజ్ అవస్థి, జస్టిస్ కృష్ణ దీక్షిత్, జస్టిస్ ఖాజీ ఎం జైబున్నీసాలకు ప్రభుత్వం జ కేటగిరి భద్రత కల్పించింది. తమకు బెదిరింపులు వస్తున్నాయని వీరు తెలియజేయడంతో ప్రభుత్వం ఈ చర్య తీసుకుంది. గురువారం సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్‌వీ రమణ నేతృత్వంలోని ధర్మాసనం సమక్షానికి ఈ అపీలు వచ్చింది. పిటిషనర్ల తరపున సీనియర్ అడ్వకేట్ దేవదత్ కామత్ వాదనలు వినిపిస్తూ, పరీక్షలు జరగబోతున్నందువల్ల ఈ అపీలుపై అత్యవసరంగా విచారణ జరపాలని గట్టిగా కోరారు. దీనిపై జస్టిస్ రమణ స్పందిస్తూ, పరీక్షలతో దీనికి సంబంధం లేదన్నారు. ఈ అంశాన్ని మరింత సున్నితంగా మార్చవద్దని కోరారు. అపీలు దాఖలైన సమయంలో దీనిపై హోలీ పండుగ తర్వాత విచారణ జరుపుతామని చెప్పిన సంగతి తెలిసిందే. ఇదిలావుండగా, చాలా మంది విద్యార్థినులు హిజాబ్ నిషేధం నేపథ్యంలో పరీక్షలకు గైర్హాజరైనట్లు తెలుస్తోంది. ఇటువంటివారికి మరోసారి పరీక్షలను నిర్వహించబోమని కర్ణాటక విద్యా శాఖ మంత్రి నగేష్ తెలిపారు.

## హైకోర్టుకు కొత్తగా పదిమంది జడ్జిలు

ప్రమాణం చేయించిన చీఫ్ జస్టిస్

**హైదరాబాద్, మార్చి 24 (అక్షర వెలుగు):** హైకోర్టుకు నూతనంగా నియమితులైన పది మంది న్యాయమూర్తులు ప్రమాణ స్వీకారం చేశారు. హైకోర్టు మొదటి కోర్టు హాల్‌లో జరిగిన కార్యక్రమంలో ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సతీశ్ చంద్రశర్మ నూతన జడ్జిలతో ప్రమాణం చేయించారు. ప్రమాణం స్వీకారం చేసిన వారిలో కాసోజు సురేందర్, సూరేపల్లి నందా, ముమ్మినేని సుధీర్‌కుమార్, జువ్వాడి శ్రీదేవి, వెంకట శ్రవణ్‌కుమార్, జీ అనుపమ చక్రవర్తి, ఎంజీ ప్రియదర్శిని, సాంబశివరావు నాయుడు, ఏ సంతోష్‌రెడ్డి, డాక్టర్ డీ నాగార్జున్ ఉన్నారు.కొత్తగా నియమితులైన పది మంది జడ్జిలతో హైకోర్టులో మొత్తం న్యాయమూర్తుల సంఖ్య 29కి చేరింది. ప్రస్తుతం 19 మంది జడ్జిలు సేవలు అందిస్తున్నారు. కాగా, రాష్ట్ర ఉన్నత న్యాయస్థానంలో 42 మంది న్యాయమూర్తులు ఉండాల్సి ఉన్నది. అయితే హైకోర్టులో ఒకేసారి పది మంది న్యాయమూర్తులు నియమితులవడం ఇదే మొదటిసారి

## రికార్డుస్థాయిలో పత్తి ధరలు



- పంటలు అమ్ముడయ్యాక పెరిగిన రేట్లు
- ధరలు పడిపోవడంతో పసుపు రైతల దిగాలు

**కర్నూలు, మార్చి 24 (అక్షర వెలుగు):** పత్తిపంటలు పూర్తిగా అమ్ముకున్న తరవాత ధరలు పెరగడంతో రైతులకు పెద్దగా ఒరిగేదేమీ లేదు. పత్తి, మిర్చి పంటలకు ఇటీవల రికార్డుస్థాయిలో ధరలు పెరిగాయి. అయితే పంటలను పూర్తిగా అమ్ముకున్న తరవాత ధరలు పెరగగడం చూస్తున్నాం. ఒకరిద్దరు రైతులు పంటలు అమ్ముకునే క్రమంలో మాత్రమే ధరలు పెరుగుతున్నాయి. ఇకపోతే చాలా కాలం తర్వాత పంటకు సరైన ధర పలకడంతో హర్షం వ్యక్తం చేస్తున్నారు. దేశ చరిత్రలోనే తొలిసారిగా క్వింటాల్ పత్తి ధర ఏకంగా 11 వేల 111 రూపాయలు పలికి ఆల్‌టైం రికార్డు క్రియేట్ చేసింది. పత్తికి పెరిగిన డిమాండ్‌తో వ్యాపారులు (మిగతా 2వ పేజీలో)

## యాదాద్రిలో కొనసాగుతున్న మహాకుంభ సంప్రోక్షణ

(మొదటి పేజి తరువాయి) బాలాలయం నుంచి ప్రధానాలయం వరకు ప్రతిష్ఠామూర్తుల శోభాయాత్ర ఉంటుందని ఆలయ ఈవో గీత తెలిపారు.యాదాద్రి పుణ్యక్షేత్రంలో ఆలయ ఉద్ఘాటన కార్యక్రమాలు నాలుగో రోజుకు చేరుకున్నాయి. మహాకుంభ సంప్రోక్షణలో భాగంగా పంచకుండాత్మక మహాయాగం నిర్వహిస్తున్నారు. బాలాలయంలో శాంతి పాఠం, చతుఃస్థానార్చన, మూలమంత్ర హవనం చేశారు. ప్రధానాలయంలో పంచవింశతి కలశ స్నపనం, నిత్యలఘు పూర్ణాహుతి చేపట్టారు. సాయంత్రం 6 గంటలకు బాలాలయంలో సామూహిక శ్రీ విష్ణు సహస్రనామ పారాయణం, యగశాలలో ద్వార తోరణ ధ్వజ కుంభ ఆరాధనలు, మూల మంత్ర హవనం నిర్వహిస్తారు. ప్రధానాలయంలో చతుఃస్థానార్చన గావించి ప్రతిష్ఠామూర్తులకు జలాధి వాసం చేపట్టి నిత్య లఘు పూర్ణాహుతితో ముగిస్తారు.

## గ్యాస్,పెట్రోల్,డిజిల్ రేట్లు తక్షణమే తగ్గించాలి

(మొదటి పేజీ తరువాయి..) పెట్రోల్ డీజిల్ ధరలపై వెరైటీగా నిరసన తెలిపారు. రోడ్లపై సైకిల్ తొక్కుతూ ఎమ్మెల్యే తన నిరసన వ్యక్తం చేశారు. సైకిల్ పై వెళ్తున్న ఎమ్మెల్యేను పలువురు కార్యకర్తలు, అభిమానులు బైక్ పై వస్తూ ఫాలో అయ్యారు. దేశ వ్యాప్తంగా పెట్రోల్, డీజిల్ ధరలు పెరిగాయి. దాదాపు ఐదు నెలల తర్వాత చమురు సంస్థలు ధరలను పెంచాయి. పెరిగిన ధరలు నేటి నుంచి అమల్లోకి వచ్చాయి. తెలంగాణలో లీటర్ పెట్రోల్‌పై 90పైసలు, డీజిల్‌పై 87పైసలు పెంచారు. దీంతో హైదరాబాద్‌లో లీటర్ పెట్రోల్ రూ. 109.10, డీజిల్ రూ95.40పైసలకు చేరింది. పెరిగిన పెట్రోల్, డీజిల్, వంట గ్యాస్ ధరలపై సర్వత్రా నిరసనలు వ్యక్తమవుతున్నాయి. పార్లమెంట్. అసెంబ్లీలో కూడా పలు పార్టీ నేతలు కేంద్రం తీరుపై విమర్శలు గుప్పిస్తున్నారు. బీజేపీ ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను అవలంబిస్తూ నిత్యావసర వస్తువుల ధరలను పెంచుతున్నది. పెంచిన రేట్లను వెంటనే తగ్గించాలని ఎన్నారై టీఆర్ఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు అనిల్ కూర్మాచలం డిమాంచ్ చేశారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అడ్డగోలుగా పెంచుతున్న గ్యాస్, పెట్రోల్ ధరలకు నిరసనగా ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ ఆధ్వర్యంలో రాంనగర్ చౌరస్తాలో చేపట్టిన నిరసన కార్యక్రమంలో అనిల్ కూర్మాచలం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..గత ఏడు సంవత్సరాల బీజేపీ పాలనలో సామాన్య ప్రజల బతుకు ఆగమైందన్నారు. ఇష్టానుసారంగా ధరలు పెంచి సామాన్యులు బతకలేని స్థితికి తీసుకొచ్చారని మండిపడ్డారు. పెంచిన ధరలు తగ్గించే వరకు సీఎం కేసీఆర్ నాయకత్వంలో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామన్నారు. దేశ ప్రజలంతా ప్రధాని మోదీకి రాబోయే రోజుల్లో సరైన గుణపాఠం చెప్పాలన్నారు. బీజేపీ ప్రభుత్వం ప్రజావ్యతిరేక విధానాలకు పాల్పడుతుందని మహబూబ్‌నగర్ కేంద్రంలో జరిగిన ఆందోళనలో ఎక్సైజ్ శాఖ మంత్రి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. సీఎం కేసీఆర్ పిలుపు మేరకు జిల్లా కేంద్రంలో కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలను తగ్గించాలని, కేంద్ర ప్రభుత్వ నిరంకుశ వైఖరిని నిరసిస్తూ తెలంగాణ చౌరస్తాలో టీఆర్ఎస్ శ్రేణులతో కలసి నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేయకుండా తెలంగాణ రైతులను మోసం చేస్తుందన్నారు. పెంచిన గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరల ను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేశారు. అనంతరం ప్రధాని మోదీ దిష్టి బొమ్మను దగ్ధం చేశారు. కార్యక్రమంలో జెడ్పీ చైర్ పర్సన్ స్వర్ణ , జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజేశ్వర్ గౌడ్, జిల్లా రైతు బంధు అధ్యక్షుడు గోపాల్ యాదవ్, రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ అల్లిపురం వెంకటేశ్వర రెడ్డి, మున్సిపల్ చైర్మన్ కేసీ నర్సింలు, డీసీసీబీ వైస్ చైర్మన్ వెంకటయ్య, జిల్లా గొర్రెల కాపరుల సహకార సంఘం అధ్యక్షుడు శాంతయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## సమిష్టి కృషితోనే సమగ్ర అభివృద్ధి

(మొదటి పేజీ తరువాయి..) పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. నారాయణరావుపేట మండలం దత్తత గ్రామమైన ఇబ్రహీంపూర్‌లో మంత్రి పర్యటించారు. గ్రామంలో డబుల్ బెడ్ రూం ఇండ్ల గృహ ప్రవేశాలకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. 37 మంది లబ్ధిదారులతో గృహ ప్రవేశం చేయించారు. గ్రామంలో అంగన్ వాడీ కేంద్రం, కిచెన్ అండ్ డైనింగ్ షెడ్, సామూహిక పాడి పశువుల వసతి సముదాయాన్ని ప్రారంభించారు. డ్రోన్ ద్వారా పంటలపై పిచికారీ ప్రయోజనాలపై వ్యవసాయ శాఖ అధికారులతో చర్చించారు. ఫోన్ మెసేజ్,మొబైల్ యాప్ ద్వారా మోటరు ఆపరేట్ చేసే పంప్ రూమ్ ప్రారంభించారు. అనంతరం నాట్కో సహకారంతో మొబైల్ క్లినిక్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..గొర్రెలు, పాడి పశువుల హాస్టల్స్ ఉపయోగించుకుంటే.. రైతులకు మేలు జరుగుతుందన్నారు. అలాగే గ్రామ పారిశుద్ధ్యం మెరుగుపడుతుంది. గ్రామంలో హెల్త్ సెంటరు ఏర్పాటు చేశాం. 70 రకాల వైద్య పరీక్షలు ఉచితంగా చేస్తారని మంత్రి తెలిపారు. గ్రామ ప్రజలందరీ హెల్త్ ప్రొ÷ల్ తయారు చేయాలని అధికారులను ఆదేశించారు.

## వివో ఏలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలి

సిఐటియు అందోల్ మండల కార్యదర్శి డి విద్యాసాగర్



**అందోల్, మార్చి24 (అక్షర వెలుగు):** వివో ఏలా సమస్యలు పరిష్కరించి బకాయి వేతనాలు చెల్లించాలని సెర్ప్ ఉద్యోగులను గుర్తించి ఉద్యోగ భద్రత కల్పించాలని సిఐటియు మండల కార్యదర్శి విద్యాసాగర్ అన్నారు ఈ సందర్భంగా ఐకెపి ఎపిఎం మాణిక్యం గారికి 28 29 తేదీల్లో జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో పాల్గొంటామని సమ్మె నోటీసు అందజేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూవివో ఏలు గత 19 సంవత్సరాలుగా మహిళా సంఘాల సభ్యులు అభివృద్ధికి మహిళల ఆర్థిక సామాజిక స్థితిగతులు మెరుగవడానికి ఏ రేయింబవళ్లు శ్రమిస్తున్న ఇప్పటి వరకు ప్రభుత్వ ఉద్యోగులు గుర్తించకపోవడం చాలా దుర్మార్గం ప్రభుత్వం ప్రవేశపెట్టిన అనేక సంక్షేమ పథకాలు ప్రజలకు అందించడంలో లో క్షేత్రస్థాయిలో నిరంతర కృషి చేస్తున్నా వారికి కనీస వేతనం అమలు చేయడం లేదు తక్షణమే వివో ఎల్ ను ప్రభుత్వ ఉద్యోగులు గుర్తించే జీవో నెంబర్ 58 సహకరించాలని అలాగే బీమా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో వివోఎ జిల్లా అధ్యక్షులు మల్లయ్య టి సువర్ణ టి సద్గుణ తదితరులు పాల్గొన్నారు

## నర్సరీలో 20 వేల మొక్కలు నాటిన వనసేవకునికి శేఖర్ కు ఘన సన్మానం



**సంగారెడ్డి, అందోల్ మార్చి 24 (అక్షర వెలుగు):** నియోజకవర్గ పరిధిలో పుల్కల్ మండలం బస్వాపూర్ గ్రామంలో గురువారం మండల పంచాయతీ కార్యదర్శి మరియు ఉపాధి హామీ సిబ్బందికి నర్సరీలో నర్సరీ పెంపకం క్షేత్రస్థాయి పర్యటన నిర్వహించడం జరిగింది. ఇందులో నర్సరీ పెంపకంలో తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి వివరించడం జరిగింది .తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన హరితహారంలో ఈ కార్యక్రమంలో నర్సరీ పెంపకం చాలా ముఖ్యమైన కార్యక్రమం కావున అన్ని గ్రామాల్లో నర్సరీ 20 వేల మొక్కలు పెంచి గ్రామాల్లో పచ్చదనం పెంపొందించాలని ఎంపీడీవో తెలిపారు అన్ని గ్రామాలు బస్వాపూర్ గ్రామాన్ని ఆదర్శంగా తీసుకొని నర్సరీలు అద్భుతమైన నర్సరీ గా తీర్చిదిద్దే ప్రయత్నం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని నర్సరీల్లో మొక్కలు పూర్తిస్థాయిలో పెంచి మంచి నర్సరీ పెంచిన వన సేవకు శేఖర్ ని సన్మానించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఏపీఓ. టిఏలు అన్ని గ్రామాల పంచాయతీ కార్యదర్శి వార్డు మెంబర్లు పాల్గొనడం జరిగింది.

## రికార్డుస్థాయిలో పత్తి ధరలు

(మొదటి పేజి తరువాయి) అధిక ధరలకు కొనుగోలు చేస్తుండడం రైతులకు కలిసొస్తోంది. దేశీయంగా, అంతర్జాతీయ స్థాయిలో డిమాండ్ పెరగడంతో పత్తి కొనుగోలుకు వ్యాపారులు పోటీపడుతున్నారు. నాణ్యమైన పత్తిని ఎంత ధరైనా పెట్టి కొనేందుకు ఆసక్తి కనబరుస్తున్నారు. పత్తి సీజన్ ముగింపు దశకు చేరుకోవడంతో పత్తికి కొరత ఏర్పడింది. పత్తికి ఉన్న డిమాండ్.. అటు ఉత్పత్తి తగ్గడంతో వ్యాపారుల మధ్య పోటీ పెరిగింది. కర్నూలు జిల్లా ఆదోని వ్యవసాయ మార్కెట్‌లో పత్తి కొనుగోలు వ్యాపారులు పోటీపడ్డారు. ఏకంగా క్వింటాల్ పత్తికి 11 వేల 111 రూపాయలు వెచ్చించి కొనుగోలు చేశారు. ఇంత భారీస్థాయిలో పత్తి అమ్ముడు కావడంపై రైతుల ఆనందం వ్యక్తం చేశారు. ఆదోని పరిసర ప్రాంతాల్లో జిన్నింగ్ అండ్ ప్రెస్సింగ్ పరిశ్రమలు అధికంగా ఉన్నాయి. దూది బేళాల ఉత్పత్తికి అవసరమైన పత్తి మార్కెట్‌కు రాకపోవడంతో వ్యాపారులు పత్తికోసం పోటీపడుతున్నారు. ఇన్నాళ్లు కనీస మద్దతు ధర దొరక్క.. పెట్టిన పెట్టుబడి కూడా రాక పత్తి రైతులు పురుగుమందు తాగి ఆత్మహత్య చేసుకున్న ఘటనలు అనేకం ఉన్నాయి. ఈ సారిమాత్రం పరిస్థితి కాస్త భిన్నంగా మారి.. ధరలు రికార్డు స్థాయిలో పలుకుతున్నాయి. ఏదిఏమైనా చాలా కాలం తర్వాత కష్టానికి తగిన ప్రతిఫలం దక్కడంపై పత్తి రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఇదిలావుంటే పసుపు రైతు తీవ్రంగా నష్టపోయాడు. ధరలు ఆకాశంలో ఉన్నప్పుడు ఎంతో ఆశగా రైతులు పసుపు సాగు చేశారు. తీరా భారీ వర్షాలకు అరకొర దిగుబడులు రాగా రష్యా-ఉక్రెయిన్ సాకుతో ధరలు పడిపోయి రైతులు దిగాలు చెందుతున్నారు. గత నెలలో పసుపు క్వింటం రూ.7 వేలకు పైగా పలికింది. ఇప్పుడిప్పుడే పంట మార్కెట్‌కు చేరుతోంది. అధిక వర్షాలకు పంట నాణ్యత లేకపోవడం, దిగుబడి గణనీయంగా తగ్గింది. అంతర్జాతీయ మార్కెట్‌లో డిమాండ్ లేక పోవడం కూడా ధర పతనానికి మరో కారణమని వ్యాపారులు అంటున్నారు. దీన్ని సాకు చేసు కొని ధరలు బాగా తగ్గించేశారు. దీని వల్ల ప్రస్తుతం పసుపు ధర రూ.6 వేలు లోపు మాత్రమే పలుకుతోంది. గత నాలుగేళ్ల నుంచి పసుపు ధర పెరగక పోవడంతో రైతులు పెట్టిన పెట్టుబడులు రాక అప్పులపాలవుతున్నారు. సాధారణంగా దిగుబడి 30 నుంచి 40 క్వింటాళ్ల దిగుబడి రావాల్సి ఉంది. అయితే 10 నుంచి 15 క్వింటాళ్లు మాత్రమే వచ్చింది. వచ్చిన పసుపును అమ్ముకునేందుకు ధర లేకపోవడంతో కొందరు రైతులు పసుపును కడపకు తరలించి ఏసీ గోదాముల్లో ఉంచుతున్నారు. క్వింట ధర కనీసం రూ.8వేలు ఉంటే గిట్టుబాటు అవుతుందని రైతులు అంటున్నారు. ప్రభు త్వం ఇప్పటికైనా గిట్టుబాటు ధర కల్పించాలని రైతులు కోరుతున్నారు. ఈపరిస్థితుల్లో పసుపు రైతులను ఆదుకోవాలంటే రూ.8,500 నుంచి రూ.12 వేలు మద్దతు ధర నిర్ణయించి ఏపీ మార్క్‌ఫెడ్ ద్వారా ప్రభుత్వమే కొనుగోలు చేయాలని రైతులు కోరుతున్నారు.

## కరెంట్ ఛార్జీల పెంపు దారుణం

- విద్యుత్ చార్జీల పెంపుతో ప్రజలపై అధిక భారం
- పాతబస్తీలో బిల్లులు వసూలు చేసే దమ్ములేని ప్రభుత్వం
- నేడు రాష్ట్రవ్యాప్త ఆందోళనలకు బండి సంజయ్ పిలుపు



**హైదరాబాద్, మార్చి 24 (అక్షర వెలుగు):** తెలంగాణ ప్రభుత్వం పేదల నడ్డి విరుస్తోందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యుత్ చార్జీల పెంపుతో ప్రజలపై అధిక భారం మోపారన్నారు. డిస్కంలకు రూ.48 వేల కోట్ల బకాయిలు చెల్లించక పోవడం దారుణమని మండిపడ్డారు. ప్రభుత్వ శాఖలు వాడుకునే విద్యుత్‌కు బిల్లులు చెల్లించడంలేదని... మరోవైపు పాతబస్తీలో బిల్లులు వసూలు చేసే దమ్ము లేదని యెద్దేవా చేశారు. ఈ లోటును పూడ్చుకు నేందుకు ప్రజలపై భారం మోపడం సరికాదన్నారు. విద్యుత్ చార్జీలు తగ్గించే వరకు బీజేపీ పోరాడు తుందని స్పష్టం చేశారు. దీనిపై శుక్రవారం రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు చేస్తామని బండి సంజయ్ పేర్కొన్నారు. టీఆర్ఎస్ ప్రభుత్వానికి పోయే కాలం దాపురించిందని, అందుకే ప్రజలపై కరెంట్ ఛార్జీల భారం మోపుతోందని బండి సంజయ్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కరెంట్ ఛార్జీలను పెంచడాన్ని వ్యతిరేకిస్తూ బండి సంజయ్ పత్రికా ప్రకటన విడుదల చేశారు. కరెంట్ ఛార్జీల పెంపుతో రాష్ట్ర ప్రజలపై ఏకంగా 6 వేల కోట్ల రూపాయల భారాన్ని మోపడం దారుణమన్నారు. పాతబస్తీలో కరెంటు బిల్లులు వసూలు చేయడం చేతగాని కేసీఆర్ ప్రభుత్వం ఆ భారాన్ని సామాన్యులపై మోపడం అన్యాయమని ధ్వజమెత్తారు. రాష్ట్ర ప్రభుత్వం డిస్కమ్‌లకు రూ.48 వేల కోట్ల బకాయిలు ఇంతవరకు చెల్లించకపోవం దారుణమన్నారు. అట్లాగే డిస్కంలకు వినియోగదారులు చెల్లించాల్సిన కరెంట్ బకాయిలు రూ.17 వేల కోట్లుండగా.. అందులో ప్రభుత్వ శాఖలకు చెందిన బకాయిలే రూ.12,598 కోట్లు ఉండటం మరీ దారుణమన్నారు. కరెంట్ ఛార్జీల పెంపుతో ప్రజలకు షాకిచ్చిన టీఆర్ఎస్ ప్రభుత్వానికి ప్రజలు షాకిచ్చే రోజు దగ్గరపడిందన్నారు. కరెంట్ ఛార్జీలు తగ్గించేవరకు బీజేపీ పోరాడుతుందని, అందులో భాగంగా నేడు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాల్లో కరెంటు ఛార్జీల పెంపుపై ఆందోళన కార్యక్రమాలు చేపడుతున్నట్లు ఆయన పేర్కొన్నారు.

## బిజెపి పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం




**కందుకూరు మార్చి 24 (అక్షర వెలుగు):** కందుకూరు మండల కేంద్రంలోని సీతారామశాస్త్రి ఫంక్షన్ హాల్ లో బిజెపి మండల పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి బీజేపీ పార్టీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు బొక్క నర్సింహారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి సుదర్శన్ రెడ్డి అర్జున్ రెడ్డి జిల్లా కార్యదర్శి లక్ష్మణ్ ఎంపీపీ మంద జ్యోతి పాండు విచ్చేసి ఈ నెల 28 తారీకు న బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ సమక్షంలో బీజేపీ పార్టీలో చేరుతున్న కందుకూరు మండల వివిధ పార్టీల నాయకులు కార్యకర్తలు భారీగా బిజెపి పార్టీలో చేరబోతున్నారని , ఆ యొక్క కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి వివిధ మంతనాలు చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాధవ రెడ్డి జిల్లా పంచాయతీ రాజ్ కన్వీనర్ సాద మల్లారెడ్డి, జిల్లా నాయకుడు గంగాపురం రాజేందర్ రెడ్డి, దళిత మోర్చా రాష్ట్ర నాయకులు మంద పాండు, బిజెపి మండల అధ్యక్షులు అశోక్ గౌడ్, ప్రధాన కార్యదర్శి అంజి రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఊటు మహేందర్, ఎంపీటీసీ బక్క మల్లేష్ బిజెపి మండల కమిటీ వివిధ మోర్చా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## స్వామివారి రథోత్సవం వేడుకల్లో పీసీసీ కార్యదర్శి దండెం రామ్ రెడ్డి



**ఇబ్రహీంపట్నం, మార్చి 24 (అక్షర వెలుగు):** ఇబ్రహీంపట్నం నియోజకవర్గం, తుర్కయంజల్ మున్సిపాలిటీ, కొహెడ గ్రామంలో వేణుగోపాల స్వామి వారి బ్రహ్మోత్సవం సందర్భంగా ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు రాత్రి రథోత్సవంలో పాల్గొని, స్వామీ వారిని దర్శించుకొని, ప్రత్యేక పూజలు నిర్వహించిన టీపీసీసీ కార్యదర్శి దండెం రాంరెడ్డి, కొత్త కుర్మా శివకుమార్,ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కర్రే తిరుమల రెడ్డి, తుర్క యంజాల మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు, కౌన్సిలర్ కొత్త కుర్మ మంగమ్మ, 4 వ వార్డు కౌన్సిలర్ జ్యోతి జంగయ్య, మున్సిపాలిటీ మాజీ అధ్యక్షులు కందాల బలదేవరెడ్డి, స్టేట్ కిసాన్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ గుండ్ల వెంకట్ రెడ్డి, కౌన్సిలర్ వేముల అమరేందర్ రెడ్డి, ఆలయ ధర్మకర్తలు, కృపాకర్ గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, బద్దం శ్రీనివాస్ రెడ్డి, ధర్మారెడ్డి, పసుల దేవేందర్, దాసరి నర్సింగ్, దేసారం జగన్ మోహన్ గౌడ్, నర్సింగ్, మధు, పండుగుల రాము, అక్షయ్ మరియు గ్రామ పెద్దలు, తదితర నాయకులు, పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

## విద్యుత్ చార్జీలను ఉపసంహరించుకోకపోతే ప్రభుత్వనికి వ్యతిరేకంగా పోరాటం చేస్తాం

ఆప్ తెలంగాణ సెర్చ్ కమిటీ చైర్మన్ ఇందిరాశోభన్




**హైదరాబాద్, మార్చి 24 (అక్షర వెలుగు):** తెలంగాణలో విద్యుత్ చార్జీల పెంపును ఆమ్ ఆద్మీ పార్టీ తీవ్రంగా తప్పు పట్టింది. కరోనా కష్ట కాలం నుంచి ఇప్పుడిప్పుడే కోలుకుంటున్న ప్రజలు, పరిశ్రమలపై విపరీతంగా చార్జీలు పెంచి కోలుకోని విధంగా దెబ్బతీస్తున్నారని ఆప్ తెలంగాణ సెర్చ్ కమిటీ చైర్మన్ ఇందిరాశోభన్ విమర్శించారు. గురువారం మధ్యాహ్నం ఆమె మీడియాతో మాట్లాడారు. గృహ వినియోగదారులకు యూనిట్‌కు 50 పైసలు, పరిశ్రమలకు యూనిట్‌కు రూపాయి చొప్పున పెంచి మోయలేని భారాన్ని వేసిందని ఆరోపించారు. డిస్కాంలు పెట్టిన పెంపుదల ప్రతిపాదనలను ఉన్నదున్నట్టు రెగ్యులేటరీ కమిషన్ ప్రకటించడమంటే ప్రతిపాదనలను సమగ్రంగా పరిశీలించలేదని అర్థమవుతున్నట్టు ఆమె చెప్పారు. గృహాలకు యూనిట్‌కు రూ.1.45 పైసలు కాగా ప్రస్తుతం యూనిట్‌కు 50 పైసలు పెంచి రూ.1.95 పైసలు చేయడం వల్ల 34 శాతం పెంచారని ఆమె ఆరోపించారు. దాదాపు 60 లక్షల మంది వినియోగదారులపై ప్రభుత్వం మోయలేని భారం మోపిందన్నారు. టారీఫ్ రేట్ల బహిరంగ విచారణలో పాల్గొన్న అనేక మంది ఛార్జీలు పెంచవద్దని, భారాలను ప్రభుత్వమే సబ్సిడీగా భరించాలని శాస్త్రీయంగా వివరించినా ప్రభుత్వ పట్టించుకోలేదని వాపోయారు. డిస్కాంలు తమ అంతర్గత సామర్థ్యాన్ని అభివృద్ధి చేసుకోకుండా కేవలం ఛార్జీల పెంపుపైనే దృష్టి పెట్టాయని ఆరోపించారు. ట్రాన్స్‌ఫార్మర్లు, సబ్‌స్టేషన్ల నిర్వహణ చాలా లోపభూయిష్టంగా ఉండడంతో నష్టాలు పెరుగుతున్నాయని అన్నారు. బహిరంగ మార్కెట్‌లో అతితక్కువకు లభ్యమవుతున్న విద్యుత్‌ను కొనకుండా, ఎక్కువ రేట్లకు వేలంలో పాడినవారి దగ్గర కొనుగోలు చేస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వ విద్యుత్ జనరేషన్ కంపెనీల నుండి కాకుండా అధిక ధరలకు అమ్మే ప్రయివేటు జనరేషన్ కంపెనీల నుండి కొనుగోలు చేయడంతో ఛార్జీల భారాన్ని వినియోగదారులపై వేస్తున్నారని విమర్శించారు. జీడీపీలో నెంబర్ 1 నిలిచామని గొప్పలు చెప్పుకుంటున్న ప్రభుత్వం, మోయలేని చార్జీలు ఎందుకు వేస్తుందో తెలంగాణ ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఢిల్లీ సీఎం కేజ్రీవాల్ గృహ సముదాయాలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తుంటే..తెలంగాణ ప్రభుత్వం విపరీతంగా చార్జీలు పెంచి, పేద ప్రజల నడ్డి విరుస్తోందని విమర్శించారు. 400 యూనిట్లలోపు అన్ని వర్గాల ప్రజలకు ఢిల్లీ ప్రభుత్వం 50 సబ్సిడీ ఇస్తున్న విషయాన్ని ఆమె గుర్తు చేశారు. జీహెచ్ఎంసీ ఎన్నికల్లో సెలూన్లకు 200 యూనిట్ల కరెంట్ ఉచితంగా ఇస్తామని హామీ ఇచ్చిన కేసీఆర్ ప్రభుత్వం, అ తర్వాత మొండి చేయి చూపిందన్నారు. పైసా టాక్స్ వసూలు చేయకుండా కేజ్రీవాల్ ప్రభుత్వం ఉచితంగా ఇన్ని ఇస్తుంటే.. ప్రజల నుంచి పెద్ద ఎత్తున పన్నుల రూపంలో వసూలు చేస్తున్న వేల కోట్ల రూపాయలను రాష్ట్ర ప్రభుత్వం ఏం చేస్తోందని ప్రశ్నించారు. నిత్యవసర ధరలు, పెట్రోల్.. డీజిల్ ధరలు, సిలిండర్ ధరలు పెరిగి అయోమయంలో పడిన ప్రజలకు తెలంగాణ ప్రభుత్వం విద్యుత్ చార్జీలు పెంచి షాకిచ్చిందన్నారు. ప్రజా వ్యతిరేక నిర్ణయాలు తీసుకుంటున్న టిఆర్ఎస్ ప్రభుత్వానికి ప్రజలే తగిన బుద్ధి చెబుతారని ఇందిరాశోభన్ హెచ్చరించారు. పెరిగిన విద్యుత్ చార్జీలను ఉపసంహరించుకోకపోతే ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున రాష్ట్ర వ్యాప్తంగా పోరాటం చేస్తామని ఇందిరాశోభన్ హెచ్చరించారు.

## కేంద్రం తీరు దురదృష్టకరం

(మొదటి పేజి తరువాయి) ప్రభుత్వమా పండిన ధాన్యం కొనాల్సిన బాధ్యత ఉన్న కేంద్రం నిరాకరించడం దుర్మార్గం రైతుల ఆదాయం 2022 వరకు రెట్టింపు చేస్తామన్న కేంద్రం కనీసం రైతులు పండించిన పంటలను కొనకపోవడం సిగ్గుచేటు ఈ దేశంలో ప్రజలను అన్ని విషయాలలో కేంద్రం మోసం చేసింది తెలంగాణ ప్రజలకు, దేశ రైతాంగానికి కేంద్రం క్షమాపణ చెప్పే పరిస్థితి త్వరలోనే వస్తుంది మోడీ గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు సమాఖ్య స్ఫూర్తి లేదని, కేంద్రం వివక్ష చూపుతుందని 2013లో రైతులతో సమావేశం పెట్టారు .. ఈ రోజు అదే సమాఖ్య స్ఫూర్తిని మోడీ నాయకత్వంలోని కేంద్రం దెబ్బ తీస్తున్నది ఈ దేశ జీడీపీ పెంపుదలలో కేంద్రం విఫలమయింది ఈ దేశంలో నిరుద్యోగం నియంత్రించడంలో కేంద్రం విఫలమయింది ఇన్నేళ్లలో మోడీ పాలనలో ఎలాంటి నూతనత్వం లేదు ధాన్యం కొనుగోళ్ల విషయంలో కేంద్రం వైఖరి దుర్మార్గం ముఖ్యమంత్రి కేసీఆర్ గారి సూచన మేరకు ఈ విషయంలో ముందుకువెళ్తాం పశుపక్షాదులకు నీళ్లు లేని చోట ఎండాకాలంలో చెరువుల అలుగులు పారిస్తున్నాం తెలంగాణ రైతులను ఆదుకున్నది కేసీఆర్ గారా ? ఈ కేంద్రంలోని బీజేపీ మొనగాళ్లా తమకు అధికారం లేని చోట ఇతర పార్టీల ప్రభుత్వాలను కేంద్రంలోని బీజేపీ ఇబ్బందులు పెడుతున్నది అబద్దాలతో బీజేపీ అధికారంలోకి వచ్చింది .. వారి మేనిఫెస్టోను చూస్తేనే ఈ విషయం బోధపడుతుంది కేంద్రమంత్రి పీయూష్ గోయల్ తో సమావేశం అనంతరం ఢిల్లీ తెలంగాణ భవన్ లో నిర్వహించిన మీడియా సమావేశంలో రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, హాజరైన మంత్రులు గంగుల కమలాకర్ , ప్రశాంత్ రెడ్డి , పువ్వాడ అజయ్, రాజ్యసభ సభ్యులు కేశవరావు, పార్లమెంటరీ పార్టీ నేత నామా నాగేశ్వరరావు తదితరులు

## 46వ సర్వసభ్య సమావేశం



**ఇబ్రహీంపట్నం,మార్చి24 (అక్షర వెలుగు):** ఇబ్రహీంపట్నం నియోజకవర్గం లోని తుర్కయంజాల్ మున్సిపాలిటీ లోని సహకార సంఘం ఆధ్వర్యంలోసంఘ అధ్యక్షులు కొత్త కురుమ సత్తయ్య అధ్యక్షతన 46వ సర్వ సభ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మంచిరెడ్డి కిషన్ రెడ్డి విచ్చేసి రైతులకు సబ్సిడీ పై వ్యవసాయ పనిముట్లు పంపిణీ చేశారు. సంఘంలో ఉన్న రైతులు అందరూ సకాలంలో డబ్బులు చెల్లింపులు చేసి సంఘం అభివృద్ధికి కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ కొత్త రామ్ రెడ్డి డైరెక్టర్లు పాలకవర్గ సభ్యులు, సంఘ సిబ్బంది, రైతులు తదితరులు పెద్ద మొత్తంలో పాల్గొన్నారు.

## బీహార్‌కు 11మంది మృతదేహాల తరలింపు

**హైదరాబాద్, మార్చి 24 (అక్షర వెలుగు):** సికింద్రాబాద్ అగ్నిప్రమాద ఘటనలో మృతదేహాలను అధికారులు శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు తరలించారు. గురువారం తెల్లవారుజామున గాంధీ ఆస్పత్రి మార్చురీ నుంచి శంషాబాద్‌కు మృతదేహాలను తరలించారు. ప్రస్తుతం 6 మృతదేహాల తరలింపు పక్రియ పూర్తి అయ్యింది. శంషాబాద్ ఎయిర్‌పోర్టు నుంచి మృతదేహాలను పాట్నాకు తరలించారు. అక్కడి నుంచి అంబులెన్స్ ద్వారా స్వస్థలాలకు మృతదేహాలను చేరుకోనున్నాయి. మరో 5 మృతదేహాలను ఎయిర్‌పోర్ట్‌కు తరలించనున్నారు. బోయగూడ ప్రమాదంలో 11 మంది కార్మికులు మృతి చెందిన విషయం తెలిసిందే.

## బ్యాంకులకు నాలుగురోజుల వరుస సెలవులు

### శని,ఆదివారాలతో పాటు రెండ్రోజులు సమ్మె

**న్యూఢిల్లీ, మార్చి 24 (అక్షర వెలుగు):** బ్యాంకులకు వరుసగా నాలుగు రోజులు సెలవులు రానున్నాయి. ప్రభుత్వరంగ బ్యాంకుల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా మార్చి 28, 29 తేదీల్లో దేశ వ్యాప్త సమ్మెకు పలు బ్యాంకు యూనియన్లు పిలుపునిచ్చాయి. ఈవారంలో 26న నాలుగో శనివారం , ఆదివారం (27)తో కలిపి నాలుగురోజులు సెలవులు రానున్నాయి. ఏప్రిల్‌కు సంబంధించిన బ్యాంకు సెలవుల జాబితాను ఆర్‌బిఐ విడుదల చేసింది. ఈ నెలలో మొత్తం 15 రోజులు బ్యాంకులకు సెలవులురానున్నాయి. వచ్చే 6 రోజుల్లో4 రోజులు బ్యాంకులు పనిచేయవు. మార్చి 26 నుంచి ఏప్రిల్ 5 మధ్య బ్యాంకులు నాలుగు రోజులే పని చేస్తాయి. ఇండియన్ బ్యాంక్ ఎంప్లాయిస్ యూనియన్లు మార్చి 28-29 తేదీలలో రెండు రోజుల సమ్మెను ప్రకటించాయి. సమ్మె కారణంగా బ్యాంకింగ్ సేవలు ప్రభావితం కావచ్చని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా పేర్కొంది. ఇలాంటి పరిస్థితుల్లో నాలుగు రోజుల పాటు బ్యాంకులు మూతపడనున్నాయి. ఆల్ ఇండియా బ్యాంక్ ఎంప్లాయిస్ అసోసియేషన్, బ్యాంక్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా, ఆల్ ఇండియా బ్యాంక్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఈ సమ్మెకు పిలుపునిచ్చాయి. ప్రభుత్వ రంగ బ్యాంకులను ప్రైవేట్ పరం చేయాలన్న ప్రభుత్వ నిర్ణయానికి నిరసనగా ఈ సమ్మె జరుగుతోంది. ఎస్‌బీఐ తమ శాఖలు, కార్యాలయాల్లో పనులను సాధారణీకరించేందుకు ప్రయత్నిస్తామని, అయితే సమ్మె కారణంగా ఇక్కడి పనులపై కొంత మేర ప్రభావం పడవచ్చని పేర్కొంది. ప్రభుత్వ రంగ బ్యాంకుల్ని ప్రైవేటీకరణను ఆపడం, మొండి బకాయిల్ని రికవరీ చేయడం, బ్యాంకు డిపాజిట్లపై వడ్డీ రేట్లు పెంచడం, కస్టమర్లపై భారీ సర్వీస్ ఛార్జీలు తొలగించడం, ఐదు రోజుల పనిదినాలు, చైల్డ్ కేర్ లీవ్స్, నేషనల్ పెన్షన్ సిస్టమ్‌ను తొలగించడం, పాత పెన్షన్ పథకాన్ని అమలు చేయడం, డియర్‌నెస్ అలవెన్స్‌లో క్రమరాహిత్యాన్ని తొలగించడం లాంటి ఉన్నాయి. బ్యాంకులు సమ్మెలో ఉన్నప్పుడు ఖాతాదారులకు బ్యాంకు బ్రాంచ్‌లో లభించే సేవలకు అంతరాయం కలుగుతుంది. అయితే డిజిటల్ పద్ధతిలో బ్యాంకింగ్ లావాదేవీలు చేయొచ్చు. నెట్ బ్యాంకింగ్, మొబైల్ బ్యాంకింగ్, యూపీఐ, నెఫ్ట్, ఆర్‌టీజీఎస్ లాంటి ప్లాట్‌ఫామ్స్ ద్వారా లావాదేవీలు జరుపుకునే వీలుంది.

### పోలీస్ శాఖలో ఉద్యోగం మీ లక్ష్యమైతే మేమున్నాం
### పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఉచిత కోచింగ్ సెంటర్‌ఏర్పాటు చేస్తున్నాం
### ఏఎస్పీ శబరీష



**భద్రాద్రి కొత్తగూడెం, మార్చి 24 (అక్షర వెలుగు):** యువత చెడు మార్గంలో ప్రయాణించకుండా ఉన్నత చదువులు చదివి బంగారు భవిష్యత్తుకు మార్గం వేసుకోవాలని మణుగూరు ఏఎస్పీ శబరీష్ తెలియజేశారు. ఆయన గురువారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం పగిడేరు గ్రామం లో పర్యటించారు. స్థానికులతో కొద్దిసేపు ముచ్చటించారు. ఇంటర్మీడియట్ చదివిన విద్యార్థులు అందరూ పోలీస్ నోటిఫికేషన్ వెలువడిన నేపథ్యంలో ఉద్యోగాల ప్రిపరేషన్ కు సంసిద్ధం కావాలని తెలియజేశారు. కోచింగ్ కు వెళ్లలేని పేద విద్యార్థుల కోసం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఉచిత కోచింగ్ సెంటర్లు ఏర్పాటు చేస్తున్నామని ఏఎస్పీ తెలియజేశారు. ఉద్యోగం సాధించాలనే తపన మీలో ఉంటే పోలీస్ శాఖ తరపున కచ్చితంగా సహాయం అందిస్తామని తెలియజేశారు. ఉద్యోగాలు సాధించి మీ తల్లిదండ్రులు కే కాక మీ గ్రామానికి కూడా మంచి పేరు తేవాలని పిలుపునిచ్చారు. యువత చెడు మార్గాల వైపు ప్రయాణించే వద్దని వ్యసనాలకు దూరంగా ఉండాలని తెలియజేశారు. గ్రామాల్లో అనుమానిత వ్యక్తులు వచ్చినట్లయితే వెంటనే తెలియజేయాలని గ్రామస్తులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో మణుగూరు సీఐ రమేష్, పోలీస్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రపంచ క్షయవ్యాధి దినోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే దాసరి



**పెద్దపల్లి, మార్చి 24 (అక్షర వెలుగు):** పెద్దపల్లి జిల్లా కేంద్రంలో జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ప్రపంచ క్షయవ్యాధి దినోత్సవం సందర్భంగా నిర్వహించిన జాతీయ క్షయ నిర్మలన అవగాహన ర్యాలీ కార్యక్రమాన్ని జెండా ఊపి ప్రారంభించిన పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి ,ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ దాసరి మమతా రెడ్డి ,డిమ్ హెచ్ఒ ప్రమోద్ జిల్లా సూపర్డెంట్ వాసుదేవ రెడ్డి, సూపర్డెంట్ డాక్టర్ రమాకాంత్, డాక్టర్ శ్రీరామ్, డాక్టర్ మల్లేశం , ప్రభుత్వ ఆస్పత్రి సిబ్బంది ఆశ వర్కర్లు పాల్గొన్నారు,

## మండల సమాఖ్యలను బలోపేతం చేయాలి
## స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గరిమ అగర్వాల్



**కరీంనగర్, మార్చి 24 (అక్షరాల వెలుగు):** మండల సమాఖ్య లను బలోపేతం చేయాలని, సమాఖ్య సభ్యులు ఆర్థిక అభివృద్ధి సాధించేలా చూడాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గరిమ అగర్వాల్ అన్నారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో మండల సమాఖ్యల బలోపేతంపై ఏ పీ ఎం లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ మండల సమాఖ్య సభ్యురాళ్లు ప్రతి నెల రూ. 15000/- ఆదాయం పొందేలా చూడాలని అన్నారు. మండల సమాఖ్యల ద్వారా కొత్త యూనిట్లను కొత్త ఎంటర్ప్రైజెస్ లను ప్రారంభింప చేయాలని తెలిపారు. అలాగే జిల్లా సమాఖ్య ద్వారా కూడా పెద్ద యూనిట్ ను ప్రారంభించి సభ్యులకు పని కల్పించాలని అన్నారు. ఏపీఎం లకు ఇచ్చిన టార్గెట్ ను పూర్తి చేయాలని తెలిపారు. కొత్త పథకాలను ప్రారంభించాలని అన్నారు. ప్రతి నెల బ్యాంకర్లతో సమావేశం నిర్వహించాలని అన్నారు. హుజురాబాద్ నియోజకవర్గం లోని ఏ పీ ఎం లు దళితబంధు పథకం లబ్ధిదారుల యూనిట్లను పరిశీలన, పర్యవేక్షణ చేయాలని తెలిపారు. డెయిరీ యూనిట్ల ఎంపిక చేసుకునే లబ్ధిదారులు ఇప్పటి వరకు షెడ్లు నిర్మించుకో లేదని, వారు షెడ్లు నిర్మించుకునేలా చూడాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శ్రీలత, ఏపీడి వెంకటేశ్వర్లు, డి పి యం లు, ఏ పీ ఎం లు తదితరులు పాల్గొన్నారు.

## ధరల పెంపుతో సామాన్యుల వెన్ను విరుస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు



**భద్రాద్రి కొత్తగూడెం, మార్చి24 (అక్షర తెలుగు):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పొదెం వీరయ్య గారి ఆదేశాల మేరకు ఈరోజు బూర్గంపాడు మండలం టేకుల చెరువు గ్రామంలో, బూర్గంపాడు మండల కాంగ్రెస్ కమిటీ సభ్యత్వ నమోదు పై పర్యటన నిర్వహించారు, ఈ కార్యక్రమంలో భాగంగా కాంగ్రెస్ నాయకులు కువారపు.వెంకటేష్ ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కాంగ్రెస్ పార్టీ జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ తరుణ్ మిత్ర పాల్గొన్నారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి బూర్గంపాడు మండల అధ్యక్షులు కృష్ణా రెడ్డి గారు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇష్టానుసారంగా నిత్యావసర వస్తువుల ధరలు పెంచుతూ సామాన్యుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారు. ఈ ధరలు పెంచడం వలన అనేక మంది మూడు పూటల ఆకలి తీర్చుకోలేని దీన స్థితిలో ఉన్నారు, ఇటువంటి దయనీయ పరిస్థితులను తీసుకువచ్చిన ఘనత కేవలం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వానికే దక్కుతుందని, రానున్న కాలంలో ప్రజలు ఓటుతో మీ పతనానికి నాంది పలుకుతారని తెలియజేశారు. తరుణ్ మిత్ర మాట్లాడుతూ అప్పుల లో అవినీతి లో దేశాన్ని రాష్ట్రాన్ని ముందు వరుసలో ఉంచుతున్న బిజెపి టిఆర్ఎస్ ప్రభుత్వాలు సామాన్యుని అవసరాలను తీర్చడం మరచిపోవడం చాల హాస్యాస్పదంగా ఉందని, సామాన్యుడు మూడుపూటలా కడుపునిండనప్పుడు అభివృద్ధి ఎలా ఉంటుంది, తక్షణమే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిత్యవసర వస్తువులు మరియు కరెంట్ చార్జీలు పెట్రోల్ చార్జీలు తగ్గించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు కమిటీ కృష్ణ బూర్గంపాడు మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు గోనె రేణుక, మహిళ మండల ప్రధాన కార్యదర్శి భూక్య సుగుణ, కొమ్ము రవి, మరియు తదితర కాంగ్రెస్ నాయకులు యువకులు పాల్గొన్నారు

## సామాన్యుల నడ్డి విరుస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గద్దె దిగాలి..

నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సత్యప్రసన్న రెడ్డి డిమాండ్

గ్యాస్.. పెట్రోల్ ధరల పెంపుపై నగర కాంగ్రెస్..మహిళా కాంగ్రెస్ వినూత్న నిరసన..




**కరీంనగర్, మార్చి 24(అక్షర వెలుగు):** కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం సామాన్యుల నడ్డి విరుస్తోందని, పెంచిన వంట గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలను తక్షణమే ఉప సంహరించుకోవాలని నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కర్ర సత్య ప్రసన్న రెడ్డిలు డిమాండ్ చేశారు. గురువారం పెరిగిన గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరల పెంపును నిరసిస్తూ తెలంగాణ చౌక్ నుండి కలెక్టరేట్ వరకు నగర కాంగ్రెస్, మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో వినూత్న నిరసన తెలిపారు. కాంగ్రెస్ నాయకులు రిక్షా నడుపుతూ..మహిళా నాయకురాళు కట్టెల మోపుతో, ఖాళీ సిలిండర్లతో నిరసన ర్యాలీ చేపట్టారు. ఈసందర్భంగా నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా నరేంద్ర మోడీ ప్రభుత్వం 5 రాష్ట్రాల ఎన్నికల అనంతరం పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలను అమాంతం పెంచేసి సగటు జీవి బ్రతకడం కష్టతరం చేసిందని మండిపడ్డారు. అంతర్జాతీయ మార్కెట్ లో క్రూడాయిల్ ధరలు పెరుగుతున్నాయని పత్రికల్లో, మీడియా లో చూస్తున్నాము, రష్యా నుండి తక్కువ ధరకు లక్షల బ్యారెల్ల ఆయిల్ కొనుగోలు చేస్తే, తక్కువ ధరలకు ఇవ్వాల్సిందిపోయి, అధిక ధరలకు పెట్రోల్, డీజిల్ ను ఎందుకు విక్రయిస్తున్నారో దేశ ప్రజలకు మోడీ ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. 2004 నుండి 2014 వరకు యూపీఏ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో రూ. 369 ఉన్న గ్యాస్ ధర ఇపుడు పెంచిన 50 రూపాయలతో వేయి రూపాయల పై చిలుకు దాటిందని ఇది బిజెపి ప్రభుత్వానికి సిగ్గు చేటన్నారు. పేద మధ్య తరగతి ప్రజలకు గ్యాస్ కొనుక్కోని వంట చేసుకుని పరిస్థితులు లేవని దుయ్యబట్టారు. మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు కర్ర సత్యప్రసన్న రెడ్డి మాట్లాడుతూ దేశంలోని పలు రాష్ట్రాలు పెట్రోల్ మరియు డీజిల్ ధరల్లో రాష్ట్ర పన్నులు 2 రూపాయల నుండి 8 వరకు తగ్గిస్తే, తెలంగాణ రాష్ట్రంలో కేసీఆర్ ప్రభుత్వం మాత్రం పన్ను మినహాయింపు ఇవ్వకుండా పేద ప్రజలపై ఆర్థిక భారాన్ని మోపుతొందని విమర్శించారు. పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు తగ్గించకపోతే ఆభారం రవాణ చేసే నిత్యవాసర సరకుల ధరలపై పడి సామాన్యుడి జీవనం, ఆర్థిక బారం కానుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికయినా బీజేపీ,టిఆర్ఎస్ ప్రభుత్వాలు పేద మధ్య తరగతి ప్రజలను దృష్టిలో పెట్టుకొని పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలను తగ్గించాలని లేని పక్షములో కాంగ్రెస్ పార్టి పక్షాన ఆందోళన కార్యక్రమాలు మరింత ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు.. సమద్ నవాబ్, యండి తాజ్, పులి ఆంజనేయులు, గుండాటి శ్రీనివాస్ రెడ్డి, అబ్దుల్ రెహమాన్, లింగంపెల్లి బాబు, మామిడి సత్యనారాయణ రెడ్డి, గడ్డం విలస్ రెడ్డి, కొరివి అరుణ్ కుమార్, నిహాల్, యనమల మంజుల, ఖమరుద్దీన్, ఎజ్రా, దన్న సింగ్, దీకొండ శేఖర్, రోళ్ల సతీష్, జీడి రమేష్, అజ్మత్, జీలకర్ర రమేష్, ముక్క భాస్కర్, శబనా మహమ్మద్, నదీమ్, శహింషా, చాంద్, రామిడి తిరుపతి, ఎం.రాంరెడ్డి, సాయికిరణ్, సర్వర్ ఖాన్, ఆమెర్, భారతమ్మ, పద్మ, కవిత, సునీత, రాధ, జ్యోతి, పుష్పాలత, సుజాత కవిత తదితరులు పాల్గొన్నారు.

## పేద ప్రజల నడ్డి విరుస్తున్న మోడీ సర్కార్...

పెంచిన గ్యాస్ డీజిల్ పెట్రోల్ ధరలను వెంటనే తగ్గించాలి రామగుండం శాసనసభ్యులు కోరుకంటి చందర్



**పెద్దపల్లి, మార్చి 24 (అక్షర వెలుగు):** కేంద్ర ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పికొట్టేందుకు రాష్ట్ర వ్యాప్తంగా టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేపడుతోంది. ఇందులో భాగంగా పెంచిన గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలను తగ్గించాలని పెద్దపల్లి జిల్లా గోదావరిఖని ఎన్టీపీసీ రాజీవ్ రహదారిపై రామగుండం మేయర్ బంగి అనిల్ కుమార్ ఆధ్వర్యంలో రాస్తారోకో చేపట్టారు. కార్యక్రమంలో రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ పాల్గొని రహదారి పై కట్టెల పొయ్యి వెలిగించి నిరసన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం గ్యాస్ పెట్రోల్ డీజిల్ ధరలను పెంచి సామాన్యుడి నడ్డి విరుస్తోందని చందర్ పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక ధర్నాలు రాస్తారోకోలు బంద్ అయ్యాయని కానీ కేంద్ర ప్రభుత్వం చేస్తున్న ప్రజా వ్యతిరేకలకు మూలంగా ప్రజలు రోడ్డెక్కే పరిస్థితులు వస్తున్నాయన్నారు. ఇప్పటికే నిత్యావసర సరుకుల ధరలు పెరిగి ప్రజలు దిక్కుతోచని స్థితిలో ఉన్నారన్నారు. కేంద్ర ప్రభుత్వం పెంచిన పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలతో పాటు నిత్యావసర సరుకుల ధరలు తగ్గించాలని డిమాండ్ చేశారు. ఈ రాస్తారోకో కార్యక్రమంలో రామగుండం నగర మేయర్ డాక్టర్ బంగి అనిల్కుమార్ డిప్యూటి మేయర్ నడిపెల్లి అభిషేక్ రావు కార్పొరేటర్లు కుమ్మరి శ్రీనివాస్ కల్వచర్ల క్రిష్ణవేణి భూమయ్య ఇంజపురి పులిందర్ కోమ్ము వేణుగోపాల్ బాల రాజ్ కుమార్ జేట్టి జ్యోతి నాయకులు అడ్డాల రామస్వామి శ్రీనివాస్ గంగ శ్రీనివాస్ బొడ్డు రవీందర్ చెలకలపల్లి శ్రీనివాస్ జహిద్ పాషా అచ్చె వేణు మెతుకు దేవరాజ్ వీరాలాల్ కుమ్మరి శారద సత్యం ఆడప శ్రీనివాస్ ఓదేల రవి నూతి తిరుపతి భురుగు వంశీకృష్ణ ఈదూనూరి శంకర్ మామిడాల రాము ఇరుగురాళ్ల శ్రావన్ వడ్డెపల్లి క్రాంతి కవిత రెడ్డి తదితరులు పాల్గొన్నారు,

## ప్రజలకు బ్యాంకు లో నగదు, ఆభరణాల భద్రత పై నమ్మకం,భరోసా కల్పించేలా బ్యాంకు సేవలు అందించాలి

అప్రమత్తతే ఆయుధం, నిఘా నేత్రాలు ఏర్పాటు తప్పనిసరి : గోదావరిఖని ఏసీపీ గిరిప్రసాద్



**పెద్దపల్లి, మార్చి 24 (అక్షర వెలుగు):** గోదావరిఖని ఏసీపీ గిరిప్రసాద్ బ్యాంకు మేనేజర్ లకు బ్యాంకులో భద్రత పై అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. బ్యాంకు మేనేజర్లకు ఏసీపి సూచనలు వారికి తెలియజేయడం జరిగింది. బ్యాంకుల పట్ల భద్రత గురించి ప్రజల్లో కూడా ఆత్మస్థైర్యం పెంపొందించేందుకు మీరుకూడా వారికి అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని కోరారు. బ్యాంకు లోపల, పాటు బయట పరిసరాల విజబుల్ ఉండేలాగా సీసీ కెమెరాలు తప్పక అమర్చుకోవాలని వీటికి మూడు నెలల బ్యాక్ అప్ ఉండాలి. నాణ్యమైన రాత్రి పూట దృశ్యాలను చిత్రీకరించే నైట్ విజన్ కెమెరాలను ఏర్పాటు చేయాలి సెన్సర్‌తో కూడిన అలారమ్ సిస్టమ్‌ను అమర్చుకోవాలి వాటి పనితీరు పై కూడా ప్రతిరోజు పర్యవేక్షించాలన్నారు.ప్రతి బ్యాంక్, ఎటిఎం వద్ద రెండు షిఫ్టులలో సెక్యూరిటీ గార్డులను ఏర్పాటు చేసుకోవాలి.సెక్యూరిటీ గార్డులు నిరంతరం అప్రమత్తంగా ఉండి అనుమానాస్పద వ్యక్తులు కనిపించినప్పుడు పోలీసులను అలర్ట్ చేయాలి. అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనే విధంగా సెక్యూరిటీ గార్డులు శిక్షణ పొందాలి, బ్యాంకు ఓపెన్ సమయం లో మరియు మూసిన తరువాత అనుమానిత వ్యక్తులు ఆ ప్రాంతంలో తిరిగినట్లు కనబడిన, ఏదైనా సమస్య వచ్చిన అత్యవసర సమయాల్లో తమ పోలీసు శాఖ వారికి సమాచారం తెలియజేయాలని అన్నారు. నగదు, బంగారు ఆభరణాలు బ్యాంక్‌లో భద్రపరిచినప్పుడు వాటికి ఏ విధంగా భద్రతా చర్యలు తీసుకోవాలనే విషయంపై రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బిఐ) కొన్ని మార్గదర్శకాలను సూచించిందన్నారు. ఆర్‌బిఐ మార్గదర్శకాలను పాటించాలని సూచించారు. అదేవిధంగా సెక్యూరిటీ అలారం చెక్ చేయాలనీ అలారం ఏదైనా సమస్య ఉంటే వెంటనే దానిని సరి చేపించాలి. ప్రతిరోజు రాత్రి సమయంలో తమ పోలీసువారి వారు కూడా వచ్చి తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని అట్టి తనిఖీ సమయంలో సెక్యూరిటీ గార్డు అక్కడ అందుబాటులో ఉండాలని లేనిపక్షంలో మరుసటి రోజున బ్యాంకు సిబ్బంది వారికి తెలియజేయడం జరుగుతుంది అన్నారు. బ్యాంకు లోపల స్ట్రాంగ్ రూములలో తరుచు చెక్ చేస్తూ ఉండాలి. ప్రజలు ఎంతో కష్టపడి వారు సంపాదించిన డబ్బు, బంగారం ఇతర వస్తువులు నమ్మకం తో బ్యాంకు లలో దాచుకోవడం జరుగుతుంది కావున వారి నమ్మకను కాపాడవలసిన బాధ్యత బ్యాంకు అధికారులపైన మరియు పోలీసుల పైన ఉన్నది అని సమన్వయంతో పని చేస్తూ ప్రజల నమ్మకాన్ని పొందేలాగా పని చేయాలని బ్యాంకు మేనేజర్ లకు సూచించారు. ఈ కార్యక్రమంలో సీఐలు రమేష్ బాబు, రాజ్ కుమార్ గౌడ్, ఎస్సైలు రమేష్, స్వామి, నరేష్ కుమార్, శైలజ,స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాలను ఎండగట్టాలి.




కేసిఆర్ పిలుపు మేరకు రైతు పక్షాణ నిలిచి మరో ఉద్యమం చేపట్టాలి.

కేంద్ర ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానం పై టీఆర్ఎస్ పార్టీ సన్నాహాక సమావేశం.

టీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు జి.వి రామకృష్ణ రావు, మేయర్ సునిల్ రావు.

**కరీంనగర్, మార్చి 24 (అక్షర వెలుగు):** కేంద్ర ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాలకు నిరసన గా చేపట్టే కార్యక్రమాల పై కరీంనగర్ పద్మనాయక కళ్యాణ మండపంలో తెలంగాణ రాష్ట్ర సమితీ కరీంనగర్ నియోజక వర్గం సన్నాహాక సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు జి.వి రామకృష్ణ రావు, నగర మేయర్ యాదగిరి సునిల్ రావు ముఖ్య అతిథిగా జూమ్ లో మంత్రి గంగుల కమలాకర్ హాజరై కేంద్ర ప్రభుత్వం చేస్తున్న రైతు వ్యతిరేక విధానాలను ఎండగట్టేందుకు తెలంగాణ రాష్ట్ర సమితి ద్వారా గ్రామాలు, పట్టణాలలో చేపట్టే నిరసన కార్యక్రమాల పై పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేశారు. తెలంగాణ రైతాంగానికి అండగా నిలిచి కేంద్ర ప్రభుత్వం రైతు చట్టాలు, పెంచిన ధరల పై అవలంబిస్తున్న తీరును వ్యతిరేకిస్తూ మెడలు వంచాలని దానికీ కరీంనగర్ జిల్లా పార్టీ శ్రేణులు సిద్దంగా ఉండాలని సలహాలు, సూచనలు చేశారు. అధినేత రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ ఇచ్చిన పిలుపు ప్రకారం మరో ఉద్యమానికి మనమంతా సిద్ధం కావాలని గ్రామాలు, మండలాలు, జిల్లాల స్థాయిలో నిరసన గళం విప్పలాని పార్టీ శ్రేణులకు విజ్ఞప్తి చేశారు. ఈ సంధర్భంగా టీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు సుడా చైర్మన్ జీవి రామకృష్ణ రావు మాట్లాడుతూ అధినేత ముఖ్యమంత్రి కేసిఆర్ రైతు రాజ్యం తెచ్చేందుకు కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించి వేసవి కాలంలో సైతం పంటలు పండించేలా కాళేశ్వర జలాలు తెచ్చారని అన్నారు. రైతులు వ్యవసాయం కోసం అప్పులు చేసి ఆత్మహత్యలు చేస్కోకుండా రైతు బంధు, రైతు బీమా పథకాలను ప్రవేశ పెట్టి వ్యవసాయానికి 24 గంటల కరెంటు అందిస్తూ వారి కన్నీటీని తూడుస్తుంటే బీజేపి ప్రభుత్వం మాత్రం వారి కష్టాల పాలు చేసి రాజకీయ పబ్బం గడుపుకునే ప్రయత్నం చేస్తుందన్నారు. కేంద్రం రైతు వ్యతిరేక విధానాలను అవలంబించి తెలంగాణ రాష్ట్రం పై రుద్దే కుట్ర పూరిత చర్యలు పాల్పడుతున్నారు. అందుకే మనమంతా రైతాంగానికి అండగా నిలబడి ముఖ్యమంత్రి కేసిఆర్ ఆదేశాల మేరకు కెంద్రం మెడలు వంచేందుకు టీఆర్ఎస్ పార్టీ శ్రేణులంతా సిద్ధం కావాలని పిలుపు నిచ్చారు. పార్టీ చేసే ఉద్యమ కార్యక్రమాల్లో కరీంనగర్ నియోజకవర్గం ఆదర్శం కావాలి. 26 నుండి 31 వరకు గ్రామాలు, మండలాలు, జిల్లాల్లో కూడ నిరసన గలాలు వినిపించాలన్నారు. తెలంగాణలో రైతులు పండించే ప్రతి గింజను కొనుగోలు చేయడంతో పాటు ఉపాధి హామీని వ్యవసాయ రంగానికి అనుసందానం చేయడం, సాగు నీటి ప్రాజెక్టుల పై బీజేపి పెడుతున్న ఆంక్షలను ఎత్తివేయడం. ఒక దేశంలో ఒకే పాలసీని అవలంబించి పంటలను కొనుగోలు చేయడం, వ్యవసాయ మోటార్లకు మీటర్లు బిగించే లా బీజేపి చేస్తున్న కుట్రలను తిప్పికొట్టేడం లాంటి ఎజెండా అంశాలను పరగణలోకి తీస్కోని సభలు సమావేశాల్లో ఈ అంశాల పై తీర్మాణం ప్రవేశ పెట్టాట్టి నిరసన వ్యక్తం చేస్తూ ప్రధాని మోడి కార్యాలయానికి చేరే విధంగా చూడాలన్నారు. 26 వ తేది ప్రతి గ్రామంలో సర్పంచులు గ్రామ సభలు నిర్వహించి ప్రజల సమక్షంలో బీజేపి కుట్రలను బయట పెట్టి సంబంది అంశాల పై గ్రామ సభలో తీర్మానం చేయాలన్నారు. 27 వ తేది రోజు మండల స్థాయిలో మండల పరిషత్ సమావేశాలు నిర్వహించి ఎంపిపీలు, ఎంపిటీసీలు ముఖ్యమంత్రి కేసిఆర్ ఆదేశించిన అంశాల పై తీర్మాణం ప్రవేశ పెట్టాలన్నారు. 28 వ తేదిన వ్యవసాయ ( ఏఎంసి) మార్కెట్ కార్యాలయాలు మరియు యార్డులలో సమావేశం ఏర్పాటు చేసి తీర్మాణం చేయాలి, 29 వ తేదిన డీసీసీబి, డీసిఎంఎస్ లాంటి కార్యాలయాల్లో సభ్యులు సంబందింత అంశాల పై తీర్మాణం చేయాలి. 30 వ తేదీ న జెడ్పీ సమావేశంలో జెడ్పిటీసీ సభ్యులు కేంద్ర చేస్తున్న కుట్రల పై గళం విప్పి అంశాల పై సభలో తీర్మాణం ప్రవేశ పెట్టాలన్నారు. 31 వ తేదీన మున్సిపాలిటీలు, పురపాలికలు, నగరపాలక సంస్థ సమావేశాల్లో కేంద్ర వ్యతిరేక విధానల పై తీస్కున్న అంశాల పై తీర్మాణం చేసి పంపించాలన్నారు. తెలంగాణ రాష్ట్రంను సాధించిన జెండా మరో సారి రైతుల కోసం ఉద్యమం చేపట్టాలని దానికి మనమంతా కేసిఆర్ వెంట నడవాలన్నారు. బీజేపి పార్టీ నాయకుల దౌర్భాగ్యపు ఆలోచనల వల్ల తెలంగాణ రైతాంగానికి ఈ సంక్షోభం వచ్చిందన్నారు. రైతాంగ బాగుంటేనే మనం మన రాష్ట్రం, దేశం బాగుంటుందని అలాంటి రైతాంగానికి టీఆర్ఎస్ పార్టీ శ్రేణులంతా అండగా నిలిచి మరో పోరాటం చేయాలని పిలుపు నిచ్చారు. కెంద్రం దిగివచ్చే వరకు టీఆర్ఎస్ పార్టీ ఉద్యమం ఆపేది లేదని తెలిపారు. మరో వైపు నగర మేయర్ యాదగిరి సునిల్ రావు మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ పండించిన పంటను కొనకుండా కేంద్ర ప్రభుత్వం కుంటి సాకులు వెతుకుంటూ రైతులను ఇబ్బంది పెట్టే ప్రయత్నం చేస్తుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి పార్టీ అధినేత కేసిఆర్ ముందు చూపు దిశా నిర్దేశంతో గత 8 సంవత్సరాల నుండి తెలంగాణ రాష్ట్రం గొప్ప ప్రగతిని సాధించిందన్నారు. గత ప్రభుత్వాల పాలనలో రైతులకు 24 గంటల కరెంటు లేక, పండించిన పంటకు మద్దతు ధర లభించక, పంట రుణాలు చెల్లించక రైతులు ఆత్మహత్యలు చేసుకుంటే తెలంగాణ ప్రభుత్వం వచ్చాక రైతుల గోసలు తీరాయన్నారు. ముఖ్యమంత్రి కేసిఆర్ వ్యవసాయానికి 24 గంటల కరెంట్, రైతు బంధు, రైతు భీమా పథకాలు అందించి సాగుకు నీరు అందించి రైతులకు బరోసా కల్పించి తెలంగాణ సస్యశ్యామలం చేస్తుంటే కేంద్ర ప్రభుత్వం కుట్ర పూరిత విధానాలను అవలంబిస్తుందన్నారు. బీజేపి పాలకుల దురుద్దేశం, కుట్రలతో తెలంగాణ రైతాంగం ఆంధోళనలో ఉంది. వరి పండించండి కేంద్రంతో నేను కొనిపిస్తా అని ప్రగల్బాలు పలికిన బండి సంజయ్ మాటమార్చి రాష్ట్రమే ధాన్యం కొనాలని ద్వంద వైకరి అవలంబిస్తున్నారని అన్నారు. ఇలాంటి బీజేపి నాయకుల మెడలు వంచి చేస్తున్న కుట్రలను, మోసాలను తిప్పి కొట్టేందుకు కేసిఆర్ నాయకత్వంలో మనమంతా మరో ఉద్యమం చేయాలన్నారు. ఈ యాసంగి పంటను కొనకుంటే అదే కల్లాల వద్ద బీజేపి నాయకులను బొంద పెట్టాలని పిలుపునిచ్చారు. వారిని ఇండ్ల నుండి బయటకు రాకుండా కార్యక్రమాలు చెయ్యాలన్నారు. ఆంధోళన చెందుతున్న రైతులకు అండగా నిలిచి ప్రతి గింజ కేంద్ర కొనే వరకు అధినేత కేసిఆర్ సూచించిన విధంగా మరో ఉద్యమం చేపట్టి రైతుల పక్షాణ పోరాటం చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ చల్ల స్వరూప రాణీ హరిశంకర్, కొత్తపల్లి మున్సిపల్ చైర్మన్ రుద్ర రాజు, ఎపిపీలు జెడ్పిటీసిలు కరుణ రవీందర్, పురు మండ్ల లత శ్రీనివాస్, లక్ష్మయ్య, పిల్లి శ్రీలత, మహేష్, సింగిల్ విండో చైర్మన్ రాఘవేందర్ రావు, పెండ్యాల సహోదర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు శ్యాం సుందర్, కాసారపు శ్రీనివాస్ గౌడ్, ఏఎంసి చైర్మన్ లత, టీఆర్ఎస్ కార్పోరేటర్లు, ఎంపిటీసిలు, సర్పంచులు పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## రైతులు రాయితీ పై పరదాలను పొందాలి.

కోటి విలువైన పరదాలు పంపిణీకి సిద్ధం.

జాతీయ మిర్చి టాస్క్ ఫోర్స్ కమిటీ డైరెక్టర్ నాసిరెడ్డి సాంబశివ రెడ్డి.



**భద్రాద్రి కొత్తగూడెం, మార్చి 24 (అక్షర వెలుగు):** రైతులు రాయితీపై శిల్పాలిన్ పరదాలను పొందాలని జాతీయ మిర్చి టాస్క్ ఫోర్స్ కమిటీ డైరెక్టర్ నాసిరెడ్డి సాంబశివ రెడ్డి అన్నారు. గురు వారం మండలంలోని జానంపేట లో గల ఆగ్రోస్ రైతు సేవ కేంద్రం లో రాయితీపై పరదాలను రైతులకు ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సాంబశివ రెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రైతు సాధికార విభాగం నుండి నలబై శాతం రాయితీపై శిల్పాలిన్ త్రీ డి పసుపుపచ్చ రంగు పరదాలను వికాస్ అగ్రి ఫౌండేషన్ ఆధ్వర్యంలో పంపిణీ చేస్తున్నామని ఇందుకోసం రూపాయలు కోటి విలువైన పదాలు పంపిణీకి సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. ఈ పరదాలను రైతులు పొంది ప్రస్తుత సీజన్ లో వస్తున్న అకాల వర్షాలనుండీ వ్యవసాయ పంటలను ఉత్పత్తులను రక్షించుకోవాలని రైతులకు సూచించారు. ఒక్కో పరదా పొడవు 30 అడుగులు వెడల్పు 40 అడుగుల నిడివి 160 జి ఎస్ యం మంధం కలిగి ఉంటుందని తెలిపారు. వివిధ రకాల సైజులను బట్టి పరదాల ధరలు ఉన్నాయని పరదాలు కావాలనుకునే రైతులు పట్టాదారు పాసుపుస్తకం జిరాక్సు ఆధార్ కార్డు జిరాక్స్ కౌలు రైతులు ఐతే సాగు స్వీయ ధృవీకరణ పత్రంతో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు ఒక రైతుకు గరిష్ఠంగా నాలుగు పరదాలు మాత్రమే పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. పూర్తి వివరాలకు ఆగ్రోస్ రైతు సేవ కేంద్రం జానంపేట ఫోన్ నెంబర్ 7893822300 లో రైతులు సంప్రదించాలని సూచించారు ములుగు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలలో ఒక్కో జిల్లాకు 1000 చొప్పున మొత్తం రెండు వేల పరదాలు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక రైతులతో పాటు వికాస్ అగ్రి ఫౌండేషన్ వైస్ చైర్మన్ పచ్చిపులుసు నరేష్ డైరెక్టర్లు నేలపట్ల శేషారెడ్డి చెట్టుపల్లి తిరుపతిరావు అభ్యుదయ రైతు ముళ్ళపూడి ప్రకాశం సురేష్ తదితరులు పాల్గొన్నారు

జనం కోసం - మన అక్షరం
అక్షర వెలుగు
www.aksharavelugu.com
తెలుగు దిన పత్రిక

# ఎంపీ బండి సంజయ్ కృషితోనే శాతవాహన కు 12 బి హోదా

ప్రధాని మోడీ, కేంద్ర మంత్రి , ఎంపీ బండి సంజయ్ కి కృతజ్ఞతలు..చిత్రపటాలకు పాలాభిషేకం

బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి



**కరీంనగర్, మార్చి 24 (అక్షర వెలుగు):** కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ విశేష కృషి ఫలితం తోనే శాతవాహన వర్సిటీకి 12-బి హోదా లభించిందని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి తెలిపారు. కరీంనగర్ శాతవాహన యూనివర్సిటీకి కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలోని యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యూజీసీ) 12 బి హోదాను మంజూరు చేసిన భారత ప్రధాని నరేంద్రమోడీ , కేంద్ర విద్య శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ , హోదా ఏర్పాటుకు విశేష కృషి చేసిన బిజెపి కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ లకు బిజెపి జిల్లా శాఖ ధన్యవాదాలు తెలుపుతూ గురువారం కరీంనగర్లోని తెలంగాణ చౌక్లో వారి చిత్రపటాలకు పాలాభిషేక కార్యక్రమం నిర్వహించింది. ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా అధ్యక్షుడు కృష్ణా రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అన్ని యూనివర్సిటీలు ఉన్నట్లుగానే శాతవాహనకు కూడా 12 బి హోదా కల్పించాలని కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ పలుమార్లు యూజీసీకి చేసిన విజ్ఞప్తుల ఫలితం తోనే హోదా లభించిందన్నారు. లోగడ యూనివర్సిటీకి యూజీసీ లేని కారణంతో శాతవాహన యూనివర్సిటీ ల తో కొట్టుమిట్టాడుతోందని ఆయన ఆరోపించారు. అందుకే ఎంపీ బండి సంజయ్ కుమార్ 12 బి హోదా పై ప్రత్యేక దృష్టి సారించి , హోదా కల్పించడానికి విశేష కృషి చేశారని తెలిపారు. విశ్వవిద్యాలయాలకు స్వయం ప్రతిపత్తి ఉంటుందనే విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వం గుర్తించచడం లేదని, దీనివల్ల భవిష్యత్తులో విశ్వవిద్యాలయాల పరిస్థితి మరింత దారుణంగా తయారయ్యే పరిస్థితి ఏర్పడడంతో , ఎంపీ బండి సంజయ్ కుమార్ ఇట్టి సమస్యపై దృష్టి సారించి , యు జి సి కి శాతవాహన యూనివర్సిటీ ఇబ్బందులను ,సమస్యలను ఇక్కడి పూర్తి పరిస్థితిని వివరించి ఖచ్చితంగా హోదాను అందించాలని కోరడం జరిగిందన్నారు . 12-బి హోదా తో శాతవాహన యూనివర్సిటీలో నెలకొన్న సమస్యలు, ఇబ్బందులన్నీ తొలగిపోతాయని , ముఖ్యంగా యుజిసి నిధులకు మార్గం సుగమమైందని చెప్పారు. అలాగే శాతవాహన యూనివర్సిటీ కేంద్ర ప్రభుత్వం నుండి సహాయం పొందేందుకు ఎన్సిసి మరియు ఎన్ఐఆర్ఎఫ్ సహాయంతో అకాడమిక్ ఎక్స లెన్స్ ను బలోపేతం చేయడానికి అర్హత పొందిందన్నారు . శాతవాహన వర్సిటీ నీ అన్ని విధాలా బలోపేతం చేయాలనే సంకల్పంతో ఎంపీ బండి సంజయ్ కుమార్ కృషి చేస్తున్నారని , భవిష్యత్తులో యూనివర్సిటీ విద్యార్థినీ విద్యార్థుల కోసం మరింత తోడ్పాటు అందించడానికి ఎంపీ తగిన సంకల్పంతో ఉన్నారని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోమటిరెడ్డి రాంగోపాల్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల లక్ష్మీనారాయణ, బోయినపల్లి ప్రవీణ్ రావు,జిల్లా అధికార ప్రతినిధులు జాన పట్ల స్వామి, బొంతల కళ్యాణ్ చంద్ర, , జిల్లా కార్యాలయ కార్యదర్శి మాడుగుల ప్రవీణ్ కుమార్,మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు చొప్పరి జయశ్రీ, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు అన్నాడి రాజిరెడ్డి, బీజేవైఎం రాష్ట్ర అధికార ప్రతినిధి బండారి గాయత్రి, కరీంనగర్ అసెంబ్లీ కన్వీనర్ దుబాల శ్రీనివాస్, కచ్చు రవి, బండ రమణారెడ్డి, అనూప్, జోన్ అధ్యక్షులు నరహరి లక్ష్మారెడ్డి, నాగసముద్రం ప్రవీణ్, అవుదుర్తి శ్రీనివాస్, పుప్పాల రఘు, నాంపల్లి శ్రీనివాస్, రతన్, నరెడ్ల ప్రవీణ్ రెడ్డి, కోల అశోక్, మామిడి రమేష్, పురమల ప్రసాద్, ఎలుక అభి తదితరులు పాల్గొన్నారు

## ఉద్యోగ నియామక ఉత్తర్వులు పత్రాల అందజేత



**మందమర్రి, మార్చి 24 (అక్షర వెలుగు):** మందమర్రి ఏరియాలోని జనరల్ మేనేజర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో సింగరేణిలోకి నూతనంగా 31 మందికి కారుణ్య డిపెండెంట్ లకు ఉద్యోగాల నియామకాల ఉత్తర్వుల పత్రాలను ఏరియా జనరల్ మేనేజర్ చింతల శ్రీనివాస్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ రోజు వరకు మందమర్రి ఏరియాలో 1233 కారుణ్య పత్రాలను అందజేశామని, కొత్తగా ఉద్యోగంలో చేరుతున్న ఉద్యోగులు సర్ఫేస్ లో లైట్ జాబ్ కోసం ప్రయత్నం చేయకుండా 4, 5 సంవత్సరాలు అండర్ గ్రౌండ్ లో పని చేయాలని అన్నారు. అలాగే నాగాలు చేయకుండా ఉద్యోగం చేసుకోవాలని అన్నారు. అలాగే తమ తమ విధులను సక్రమంగా నిర్వహిస్తూ, సింగరేణి లాభాల బాటలో తీసుకు రావడానికి కృషి చేయాలని అన్నారు. సింగరేణి సంస్థ నిర్దేశించుకున్న ఆశయాలను లక్ష్యాలను నెరవేర్చాలని క్రమశిక్షణతో ఉద్యోగ ధర్మాన్ని పాటించే వృద్ధిలోకి రావాలని ప్రియతమ ముఖ్యమంత్రి కేసీఆర్ కృషితోనే ఉద్యోగాలు వచ్చాయని దేశంలో ఏ బొగ్గు పరిశ్రమలో కారుణ్య నియామకాలు కొనసాగడం లేదని, సింగరేణిలో రెండవ తరానికి ఉద్యోగాలు రావడం అదృష్టంగా భావించాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో టీబీజీకేఎస్ ఉపాధ్యక్షులు మేడిపల్లి సంపత్, ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రెటరీ సత్యనారాయణ , అధికారుల సంఘం అధ్యక్షులు జక్కరెడ్డి, పిఎం. ఎస్ వరప్రసాద్, డిప్యూటీ పిఎం.ఎస్.శ్యాంసుందర్, సీనియర్ పిఓ మైత్రేయ బంధు, ఓఎస్ రాయలింగు కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# దేశవ్యాప్త సమ్మెలో పాల్గొని కార్మికుల ఐక్యతను చాటుదాం




**మందమర్రి, మార్చి 24 (అక్షర వెలుగు):** ఈ నెల 28,29 న దేశ వ్యాప్తంగా జరుగు సార్వత్రిక సమ్మెలో బొగ్గుగని కార్మికులు పాల్గొని దేశ సంపదను, ప్రభుత్వ రంగాన్ని కాపాడు కుందామని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు జనరల్ సెక్రెటరీ మందా. నరసింహారావు కార్మికులకు పిలుపునిచ్చారు. గురువారం మందమర్రి ఏరియాలోని కేకే 5 గనిలో ఐఎన్టియుసిటి, సిఐటియు ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ద్వారా సమావేశంలో కార్మికులను ఉద్దేశించి మాట్లాడుతూ, నాడు జాతీయకరణం చేసిన సంస్థలన్నింటినీ బిజెపి ప్రభుత్వం వాటాలుగా కార్పొరేట్లకు, పెట్టుబడి దారులకు అప్పగిస్తూ ప్రభుత్వ రంగాలను నిర్వీర్యం చేసే ప్రయత్నం చేస్తున్న మోడీ ప్రభుత్వానికి కనువిప్పు కలగ చేయాలన్నారు. అపార అనుభవం ఉన్న కోల్ ఇండియా సింగరేణిలో టాక్స్ లు, పన్నులు వసూలు చేస్తూ బడ్జెట్లో సరిగ్గా నిధులు కేటాయించకుండా ఆర్థికంగా దెబ్బ తీస్తూ మరోవైపు కొత్త బ్లాకులు ఇవ్వకుండా భవిష్యత్తులో ఉనికి లేకుండా ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. పేద ప్రజలకు సేవ చేసే ఉక్కు, ఎల్.ఐ.సి, రైల్వే లాంటి సంస్థలను కూడా కార్పొరేట్ పరం చేయడానికి ప్రయత్నం చేస్తూ, సహజ వనరులైన పెట్రోల్ గ్యాస్ బొగ్గు రంగాలలో పెట్టుబడులను ఉపసంహరించుకుంటూ కార్మిక వర్గాన్ని కుదిస్తూ పనిగంటలు పెంచేలా కార్మికులకు చట్టబద్ధంగా ఉన్న చట్టాలను మార్చి చట్టబద్ధత లేని కోడ్స్ తయారు చేసి కార్మికవర్గ పోరాటాలకు భయపడి అమలు చేయడం లేదని అందుకే కార్మిక వర్గం అంతా యూనియన్ల భేదం లేకుండా ఏకతాటిపైకి వచ్చి ప్రభుత్వ రంగ సంస్థల తో పాటు బొగ్గు రంగాన్ని కూడా కాపాడు కోవాలని ఆయన పిలుపునిచ్చారు. రాజకీయ సమ్మె కాదన్నా నాయకులకు పార్లమెంట్లో రాజకీయంగా చేసిన చట్టాలు వలనే నేడు కార్మికులకు ప్రజలకు ఈ దుస్థితి వస్తుందన్న విషయం ఎందుకు గుర్తు రావడం లేదని ప్రశ్నించారు. ఈ సమ్మె ప్రభావం రానున్న వేతన ఒప్పందంపైన తప్పకుండా ప్రభావం చూపుతుందని, కావున కార్మికులందరూ సమ్మెలో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు, బ్రాంచ్ కార్యదర్శి అల్లి. రాజేందర్, రామగిరి రామస్వామి, జే.ప్రవీణ్, వెంకటేష్,అరిఫ్, ఐఎన్టీయూసీ బి.సదయ్య ఫిట్ సెక్రటరీ, అసిస్టెంట్ పిట్ సెక్రటరీ ప్రసాద్, లింగయ్య, కార్మికులు పాల్గొన్నారు.

## సైన్స్ వేర్ నేషనల్ ప్యాలెస్.. 30కిపైగా ఐటెంల ప్రదర్శణ



**కరీంనగర్, మార్చి 24 (అక్షర వెలుగు):** నేషనల్ అప్పర్ ప్రైమరీ పాఠశాల వారి సైన్స్ వేర్ నేషనల్ ప్యాలెస్ ఫంక్షన్ హాల్ లో జరిగింది. దీనిలో 30కిపైగా ఐటెం లో ప్రదర్శించారు, విద్యార్థులు తల్లిదండ్రులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మధుసూదనా చారి మండల విద్యాధికారి కరీంనగర్, తుల శ్రీనివాస్ ఏ సి పి, అబ్బా సామి మాజీ డిప్యూటీ మేయర్, కార్పొరేటర గౌసియా బేగం, కార్పొరేటర్ జహారా భాను, తో పాటు కరస్పాండెంట్ సిరాజ్ మసూద్ మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# మోడి దిష్టిబొమ్మ దగ్ధం

టీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు జీ.వి రామకృష్ణ, నగర మేయర్ సునిల్ రావు ఆద్వర్యంలో పార్టీ శ్రేణుల ధర్నా.

గ్యాస్ సిలిండర్లతో వినూత్న నిరసన.



**కరీంనగర్, మార్చి 24 (అక్షర వెలుగు):** 3 వందల రూ. సిలిండర్ ధరను 8 సంవత్సరాల్లో వెయ్యి రూ. లకు పెంచిన ఘనత మోడి ప్రభుత్వానికే దక్కిందని నగర మేయర్ యాదగిరి సునిల్ రావు ఎద్దేవ చేశారు. పెంచిన గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలకు నిరసనగా గురువారం రోజు తెలంగాణ చౌక్ లో టీఆర్ఎస్ పార్టీ ఆంధోళన చేపట్టింది. జిల్లా అధ్యక్షులు జీ.వి రామకృష్ణ రావు, నగర మేయర్ యాదగిరి సునిల్ రావు ఆద్వర్యంలో టీఆర్ఎస్ పార్టీ శ్రేణులు గ్యాస్ సిలిండర్లతో వినూత్న నిరసన తెలుపుతూ... ప్రధాని నరెంధ మోడి దిష్టి బోమ్మను దహనం చేశారు. ఈ సంధర్భంగా మేయర్ సునిల్ రావు మాట్లాడుతూ... బీజేపి ప్రభుత్వం 3 వందల సిలిండర్ నుండి 1050 రూ. లకు ధరను పెంచి సామన్య మద్య తరగతి కుంటుంబాల పై పెను భారం మోపారని మండిపడ్డారు. ప్రతి రంగంపై ప్రభవం చూపే చమురుకు సంబందించిన పెంట్రోల్ ధరను 110, డీజిల్ ధరను 100 కు పెంచి ప్రజల పై మోడి భారం వేసారని అన్నారు. పెరిగిన ధరలతో సామాన్య ప్రజలు ఉక్కిరిబిక్కిరి అవుతుండటంతో పాటు కొనుగోలు చేసే ప్రతి వస్తువు పై ధరల భారం పడుతుందన్నారు. ఐదు రాష్ట్రాల ఎన్నిక అనంతరం బీజేపి పార్టీ విశ్వరూపం, రాక్షసత్వం బయడుపడుతుందని మండిపడ్డారు. ఎన్నికలకు ముందు ఒక మాటు ఎన్నికల తర్వాతా ఒక మాట మాట్లాడటం మరియు ఎన్నికల ముందు ఒక రూపం, ఎన్నికల తర్వాత మరో రూపం ప్రదర్శించడం మోడి నాయకత్వానికి వెన్నతో పెట్టిన విద్య అన్నారు. తెలంగాణ రాష్ట్రం మరియు ప్రజల పై భారం మోపుతూ ప్రజలను అదోగతి పాలు చేస్తుందని విరుచుక పడ్డారు. మరో వైపు రైతులు పండించే ధాన్యం కొనమని రైతాంగాన్ని ఆదోళన పాలు చేయడం బీజేపి రాక్షసత్వం అన్నారు. పండించిన పంటలను కొనకున్న పెంచిన గ్యాస్ పెట్రోల్ డీజీల్ ధరలు దించకున్న బీజేపి నాయకులను తిరగనివ్వమని హెచ్చరించారు. తెలంగాణ రాష్ట్రం అభివృద్ది పథంలో పోతుంటే ఓర్వలేక ఇబ్బంది పెట్టే ప్రయత్నం చేస్తున్నారని తెలిపారు. ఎన్నికల్లో ఓట్లు సీట్లు తప్ప ప్రజా సంక్షేమం, అభివృద్ది బీజేపి పార్టీకి అవసరం లేదని తేల్చి చెప్పారు. ప్రజలను రెచ్చగొట్టి... రాజకీయ పబ్బం గడుపుకోవడమే బీజేపి పార్టీ ఉద్దేశం అన్నారు. ధాన్యం కొంటా అని చెప్పిన బీజేపి పార్టీ అధ్యక్షులు ఎక్కడ పోయిండు ప్రజలను మోసం చేస్తూ తప్పించుకొని తిరుగుతున్నారని విమర్శించారు. పండించిన దాన్యం కొనగోలు చేయకుంటే బండి సంజయ్ ని అడుగడుగున అడ్డుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ చల్ల స్వరూప రాణీ హరిశంకర్, కొత్తపల్లి మున్సిపల్ చైర్మన్ రుద్ర రాజు, టీఆర్ఎస్ కార్పోరేటర్లు, ఎంపీపీలు, ఎంపిటీసీలు, జెడ్పిటీసీలు, టీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

# సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు విస్తృత స్థాయి సమావేశాలు

అందోల్ ఎమ్ఎల్ఎ చంటి క్రాంతికిరణ్




**మెదక్, ఆందోల్ మార్చి 24 (అక్షర వెలుగు):** నియోజకవర్గం వట్ పల్లి మండలం పరిధిలోని మర్వెల్లి గ్రామంలో ఈరోజు టీఆర్ఎస్ పార్టీ విస్తృతస్థాయి సమావేశం సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు ఈ సమావేశం ఆందోల్ నియోజకవర్గం ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రైతుల పట్ల మొండివైఖరి వరి ధాన్యం కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని అన్ని రాష్ట్రాలలో ఒకే రకంగా చూడాలని కేంద్రానికి మనం కట్టిన పన్ను కూడా వంద శాతం ఇవ్వకుండా చేస్తున్నారని వారన్నారు ఈ కార్యక్రమంలో నియోజకవర్గ మండల పార్టీ అధ్యక్షులు వివిధ గ్రామాల అధ్యక్షులు ముఖ్య నాయకులు వట్టిపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ రజినీకాంత్, జిల్లా పరిషత్ చైర్మన్ మంజుశ్రీ జైపాల్ రెడ్డి ,తెలంగాణ రాష్ట్ర జెడ్ పి టి సి ల ఫోరం అధ్యక్షులు ఖాదిరాబాద్ రమేష్ , రాష్ట్ర సర్పంచ్ ఫోరం ఉపాధ్యక్షుడు బోరంచ సాయిలు, అల్లాదుర్గం ఎంపిపి అనిల్ రెడ్డి, ఎక్స్ ఎంపీపీ కాశీనాథ్, వరం అధ్యక్షులు వీరారెడ్డి, తెలంగాణ రాష్ట్ర జాగృతి ఫౌండేషన్ సభ్యుడు మఠం బిక్షపతి, టేక్మాల్ మండల్ పార్టీ అధ్యక్షుడు భక్తులు వీరప్ప, టేక్మాల్ టిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి తలారి అవినాష్, పల్లె సంజీవయ్య తెరాస సోషల్ మీడియా కోఆర్డినేటర్ అశోక్ మహారాజ్ , టిఆర్ఎస్ యువజన నాయకులు వట్ పల్లి సోషల్ మీడియా కోఆర్డినేటర్ ప్రవీణ్ కుమార్ , ఈ కార్యక్రమంలో నియోజకవర్గ వివిధ గ్రామాల మండల సర్పంచులు ఎంపీటీసీలు జడ్పీటీసీలు కో ఆప్షన్ డైరెక్టర్లు రైతు సమన్వయ సమితి అధ్యక్షులు వార్డు మెంబర్లు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొనడం జరిగింది ,

## సత్ప్రవర్తన జీవిత ఖైదీలకు క్షమాబిక్ష పెట్టండి ఖైదీ కుటుంబాలకు న్యాయం చెయ్యండి



**హైదరాబాదు, నాంపల్లి మార్చి 24 (అక్షర వెలుగు):** తెలంగాణ రాష్ట్రంలోని కేంద్ర కారాగారాలు జిల్లా సబ్ జైళ్లలో పరిమితికి మించి ఖైదీలతో కిక్కిరిసిపోతున్నాయి నిబంధనల ప్రకారం కేంద్ర కారాగారాల్లో వెయ్యి మంది జిల్లా జైళ్లలో 500 సబ్ జైళ్లలో 200 మంది ఖైదీలకు మించి ఉండొద్దు అయితే 2014 నుంచి 2019 సంవత్సరాల మధ్య చర్లపల్లి హైదరాబాద్ కేంద్ర కారాగారాల్లో పరిమితికి మించిన ఖైదీలు ఉన్నారు చర్లపల్లి కేంద్ర కారాగారంలో 2015లో 1889 మంది 2016లో 1406 2017లో 1511 2018లో 1533 2019లో1689 మంది ఖైదీలు ఉన్నారు హైదరాబాద్ కేంద్ర కారాగారంలో 2015లో 724 మంది 2016లో 1119 2017లో 1241 2018లో 876 2019లో1283 మంది ఖైదీలు ఉన్నారు ఇదే సమయంలో నిబంధనల ప్రకారం ఒక్కో ఖైదీకి జైలులో 3.71 చ.మీ. భూవైశాల్యం ఉండాలి కానీ అది జైళ్లలో దొరకడం లేదు సత్ప్రవర్తన జీవిత ఖైదీలకు క్షమాబిక్ష ఇవ్వాలని ఖైదీ కుటుంబ సభ్యులు తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ గారిని కోరుకుంటున్నారు

# గ్రామపంచాయతీ భవనాల నిర్మాణంలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటాం

జిల్లా కలెక్టర్ అనుదీప్ హెచ్చరిక.




**భద్రాద్రి కొత్తగూడెం , మార్చి 24 (అక్షర వెలుగు):** గురువారం కలెక్టరేట్ సమావేశపు హాలులో పంచాయతీ భవనాలు నిర్మాణ ప్రగతి, పారిశు ద్య కార్యక్రమాలు నిర్వహణ, అంగన్వాడీ కేంద్రాల మరమ్మత్తులు, కార్యదర్శుల హాజరు నమోదు, ఇంటిపన్నులు వసూళ్లు, సిసి చార్జీలు, ట్రాక్టరు రుణాలు చెల్లింపులు, వైకుంఠ దామాలు, డంపింగ్ యార్డులు నిర్వహణ, ఉపాధి హామి పథకం పనులు, కూలీలు హాజరు, ఇంకుడు గుంతలు నిర్మాణం, అవెన్యూ ప్లాంటేషన్, బృహత్ పకృతి వనాలు, హరితహారం, నర్సరీల్లో మొక్కలు పెంపకం, తదితర అంశాలపై యంపిడిఓలు, యంపిఓలు, ఏపిఓలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయతీ భవనాల నిర్మాణాలను వేగవంతం చేయాలని నిధులు ఇచ్చినా ఎందుకు పనులు నత్తనడక సాగుతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. వర్షాకాలం కంటే ముందుగానే నిర్మాణ పనులను పూర్తి చేయాలని చెప్పారు. నిర్మాణ పనుల్లో జాప్యం చేసే కాంట్రాక్టర్లును తొలగించాలని చెప్పారు. మీ నిర్లక్ష్యం వల్ల నిర్మాణం పూర్తికాకపోతే నిధులు వాపసు తీసుకుంటానని హెచ్చరించారు. ఇంటి పన్నులు వసూళ్ల బాధ్యతను బిల్లు కలెక్టర్లుకు అప్పగించాలని, సోమవారం వరకు నూరు) శాతం వసూళ్లు పూర్తి చేయాలని యంపిఓలను ఆదేశించారు. ప్రభుత్వ కార్యాలయాల్లో పారిశుధ్య కార్యక్రమాలు. నిర్వహణ బాధ్యత గ్రామ పంచాయతీలదేనని స్పష్టం చేశారు. పాఠశాలల్లో పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహణపై చార్ట్ ఏర్పాటు చేయాలని చెప్పారు. పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహణ తీరును ఉదయమే క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహించాలని చెప్పారు. అధికారులు కార్యస్థానాల్లో ఉండాలని, పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహణ తీరుపై తాను ఆకస్మిక తనిఖీలు నిర్వహించనున్నట్లు చెప్పారు. ఉదయమే పారిశుధ్య కార్యక్రమాల నిర్వహణ తీరును యంపిఓలు తనిఖీలు చేయాలని అపుడు మాత్రమే ఉపయోగం ఉంటుందని చెప్పారు. వైకుంఠదామాల్లో నీటి సౌకర్యం. ఉండాలని, నీటి సౌకర్యం లేని వాటికి మిషన్ భగీరథ అధికారులు నీరు ఇవ్వలేమనే ధృవీకరణ తీసుకోవాలని చెప్పారు. వంద రోజులు ఉపాధిహామి పథకం పనులకు హాజరైన కుటుంబంలోని యువతకు ఉన్నతి కార్యక్రమం ద్వారా ఉపాధి అవకాశాలు కల్పనకు శిక్షణా కార్యక్రమాలకు ఎంపిక చేయాలని చెప్పారు. ఈ ఉచిత శిక్షణా కార్యక్రమాల్లో ఉచిత భోజనం, వసతితో పాటు సైఫండ్ చెల్లించడం జరుగుతుందని ఈ కార్యక్రమం ఆ కుటుంబ ఉన్నతికి ఎంతో దోహదపడుతుందని ఆయన చెప్పారు. మేట్స్ యన్ యంయంఎస్ యాప్లో కూలీల హాజరు, చేపట్టనున్న పనుల వివరాలను అప్లోడ్ చేయాలని తద్వారా ఉపాధి పథకం నిధులు ఖచ్చితంగా వినియోగించడానికి అవకాశం ఉంటుందని చెప్పారు. వ్యర్థాల ద్వారా గ్రామపంచాయతీలు ఆదాయం సమకూర్చుకునే విధంగా ఉ ండాలని చెప్పారు. తడి వ్యర్థాలతో వర్మి తయారు, పొడి వ్యర్థాలను విక్రయించాలని చెప్పారు. రహదారుల వెంబడి వ్యర్థాలుంటే ఇంకా చెప్పేదేం ఉండదని, నేరుగా షోకాజ్ నోటీసులు జారీ చేయడమేనని చెప్పారు. నిర్లక్ష్యం వల్ల తడి, పొడి వ్యర్థాల సేకరణ జరగడం లేదని, చేయడానికి ఏం కష్టమొస్తుందని ప్రశ్నించారు. ప్రధాన రహదారుల వెంబడి ఖాళీ స్థలాల్లో అవెన్యూ ప్లాంటేషన్ చేపట్టాలని చెప్పారు. నర్సరీల్లో మొక్కలు పెంపకంలో వ్యక్తిగత పర్యవేక్షణ చేయాలని, జాగ్రత్తలు చేపట్టకపోతే మొక్కలు చనిపోయే ప్రమాదం ఉన్నట్లు చెప్పారు. వేసవిలో మొక్కల సంరక్షణ చాలా ముఖ్యమని ట్యాంకుల్లోని నీరు వేడెక్కడం వల్ల మొక్కలు చనిపోతాయని, జాగ్రత్తలు పాటించాలని చెప్పారు. ఉ పాధి పనులకు పెద్ద సంఖ్యలో కూలీలు హాజరయ్యే విధంగా చర్యలు చేపట్టాలని చెప్పారు. వేసవిలో ఇంకుడు గుంతల నిర్మాణాలను పూర్తి చేయాలని వర్షాకాలంలో నీటి సంరక్షణకు ఎంతో ఉపయోగపడతాయని చెప్పారు. శ్రీరామనవమి వేడుకల్లో పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహణకు సెక్టోరియల్ అధికారులుగా యంపిఓలకు, యంపిడిఓలకు విధులు కేటాయించనున్నట్లు చెప్పారు. వేడక విజయవంతం కావడంలో మీ పాత్ర చాలా ఉందని సిబ్బందికి ప్రశంసా పత్రాలు జారీ చేయనున్నట్లు ఆయన వివరించారు. ఈ సమావేశంలో డిఆర్డిఓ మధుసూదన్ రాజు, జడ్పీ సీఈఓ విద్యాలత, డివిజనల్ పంచాయతీ అధికారి పవన్, అన్ని మండలాల యంపిఓలు, యంపిడిఓలు, ఏపిఓలు తదితరులు పాల్గొన్నారు.

## వంట గ్యాస్ డీజిల్ పెట్రోల్ ధరల పెంపునకు కేంద్ర ప్రభుత్వంపై నిరసన తెలుపుతూ జిల్లా వ్యాప్తంగా అన్ని మండల కేంద్రాలలో ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించాలి

కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు నల్లెలకుమారస్వామి



**ములుగు, మార్చి 24 (అక్షర వెలుగు):** జిల్లా కేంద్రంలో తేదీ 25-03-2022 రోజున కాంగ్రెస్ పార్టీ జాతీయ మహిళ ప్రధాన కార్యదర్శి ములుగు ఎమ్మెల్యే సీతక్క ఆదేశాల మేరకు పెరిగిన వంట గ్యాస్ ధర ఒకేసారి 50 రూపాయలు డీజిల్ మరియు పెట్రోల్ ఇంధన ధరలు పెంచుతూ ప్రజలపై అత్యధిక భారం మోపుతున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వైఖరిపై నిరసన తెలియజేస్తూ ధర్నా మరియు రాస్తారోకో కార్యక్రమం ములుగు జిల్లా లోని అన్ని మండల కేంద్రాలలో నిర్వహించాలి అని కావున ములుగు జిల్లా లోని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మండల అనుబంధ సంఘాల అధ్యక్షులు ప్రజా ప్రతినిధులు సహకార సంఘం చైర్మన్ మరియు పాలకవర్గ సభ్యులు మండల ముఖ్య నాయకులు గ్రామాల అధ్యక్షులు మరియు కమిటీలు యూత్ నాయకులు మహిళ నాయకురాళ్లు కార్యకర్తలు మరియు సీతక్క గారి అభిమానులు భారీగా తరలివచ్చి ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరని కోరుతూ

# దళిత జర్నలిస్టుల శిక్షణ తరగతులను జయప్రదం చేయాలి

ఎం జె ఆఫ్ నల్లగొండ జిల్లా అధ్యక్షుడు జీడిమెట్ల రవీందర్



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న జీడిమెట్ల రవీందర్

**మునుగోడు, మార్చి 24 (అక్షర వెలుగు):** తెలంగాణ మీడియా అకాడమీ ఆధ్వర్యం లో ఈ నెల 26, 27 తేదీల్లో నిర్వహించనున్న దళిత జర్నలిస్టుల ప్రత్యేక శిక్షణ తరగతులు విజయవం తం చేయాలంటూ మాదిగ జర్నలి స్టుల ఫోరం నల్లగొండ జిల్లా అధ్యక్షులు జీడిమెట్ల రవీందర్ విలేకర్ల సమావేశంలో పిలు పునిచ్చారు జిల్లాలో ఉన్న దళిత జర్నలిస్టులు అందరూ రెండు రోజులు జరిగే ఈ శిక్షణ తరగతులు హైదరాబాద్లోని మాసబ్ ట్యాంక్ జె.ఎన్.టి.యు ఆడిటోరియం లో జరిగే శిక్షణ తరగతులలో పాల్గొని విజయవంతం చేయవలసిందిగా పిలుపు నిచ్చారు. ఈ సమావేశంలో జిల్లా నాయకులు కోడి రాములు, మండల అధ్యక్షులు మేడి అశోక్ , దండు పరశురాం, జీడిమెట్ల బాబు తదితరులు పాల్గొన్నారు.

## సన్నాహక సమావేశంలో మహిపాల్‌రెడ్డి సంచలన వాఖ్యలు

నాపై ఆరోపణలు రుజువైతే ఆత్మహత్యకు కూడా వెనుకాడను

**సంగారెడ్డి,మార్చి 24 (అక్షర వెలుగు):** పటాన్ చెరులో ఏర్పాటు చేసిన టిఆర్ఎస్ సన్నాహక సమావేశంలో మాజీ ఎమ్మెల్యే నందీశ్వర్ గౌడ్ పై టిఆర్ఎస్ ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. నా రాజకీయ జీవితంలో ఒక్క గజం స్థలం కబ్జా చేసినట్లు రుజువు చేసినా పట్టణంలోని పోలీస్ స్టేషన్ ముందు విషం తాగి ఆత్మహత్య చేసుకోవడానికి సిద్ధం అని సవాల్ చేశారు. మాజీ ఎమ్మెల్యే నందీశ్వర్ గౌడ్ ఇటీవల చేస్తున్న ఆరోపణలపై ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి భగ్గుమన్నారు. మాజీ ఎమ్మెల్యే నందీశ్వర్ గౌడ్ తాను యంపీపీ, ఎమ్మెల్యే గా ఉన్నప్పుడు పటాన్ చెరు నియోజక పరిధిలో చేసిన అభివృద్ధి పనులపై శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. తనపై కోర్టులో ఉన్న కేస్‌ను సుప్రీంకోర్టు ఆదేశాలతో హైకోర్టులో క్రాష్ చేసిందన్నారు. మాజీ ఎమ్మెల్యే నందీశ్వర్ గౌడ్ 2023 లో బీజేపీ నుండి ఎమ్మెల్యే గా టికెట్టు తెచ్చుకొని నిలబిడితే సామాన్య టీఆర్ఎస్ కార్యకర్తను నిలబెట్టి ఎమ్మెల్యే గా గెలిపిస్తానని సవాల్ విసిరారు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి. నందీశ్వర్ గౌడ్ తనపై చేస్తున్న అనుచిత వాఖ్యలు మానుకోవాలని హెచ్చరించారు.

Edited, Printed, Published & owned by **GOSUKONDA PRUDHVIRAJU**, Published From, H.No. 6-17, VI:PALIVELA, MANDAL:MUNUGODE, DIST: NALGONDA - 508244, TELANGANA,
Printed at **GPR PUBLICATIONS**. H.NO: 6-17, VI:PALIVELA, MANDAL:MUNUGODE, DIST: NALGONDA - 508244, Editor: **GOSUKONDA PRUDHVIRAJU**,
TITLE CODE.TELTEL02057, Cell:8464816456 Email: aksharavelugudaily@gmail.com, Website: www.aksharavelugu.com